ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	584.60 (296.2810)	4,10,186	4,09,872
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643 (3.94)	13,294	15,643
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	166.4678 (33.5360)	3,97,807	4,13,395

చికెన్ ధరలు	లైవ్ : రూ.120	డ్రెస్ : రూ.190	స్కిన్‌లెస్ : రూ.220



కరుస్తున్నాయ్ కాపాడరూ!

పెద్దఅడిశర్లపల్లి మండలంలో కుక్కలు నిత్యం స్వైరవిహారం చేస్తున్నాయి. మండలంలో ఈ ఏడాది జనవరి నుంచి జులై నెల వరకు మొత్తం ఏడు నెలల కాలంలో 225మంది కుక్కకాటుకు గురయ్యారు. జనవరి నెలలో 36మంది, ఫిబ్రవరిలో 17, మార్చిలో 27, ఏప్రిల్‌లో 56, మేలో 37, జూన్‌లో 31, జులైలో 21మంది కుక్కకాటుకు గురయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.

నల్లగొండ, పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయో తెలియని పరిస్థితి ఉంది. ఇటీవల నల్లగొండ పట్టణంలోని 13వ వార్డులో గిరకబావిగూడెంలో శ్రీదేవి అనే మహిళపై కుక్కలు దాడిచేసి ఆమె పేగులు బయటికి వచ్చేలా గాయపరిచాయి. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా ఓ చిన్నారి,యువకుడ్ని కుక్కలు గాయపరిచాయి. ఇక పీఏపల్లి మండలంలో ఏడు నెలల కాలంలో 225మంది కుక్కకాటుకు గురయ్యారు.

వీధుల్లో సంచరిస్తూ..

పల్లెలు, పట్టణం తేడా లేకుండా జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామం, వీధి చూసినా శునకాలు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఏదైనా పని నిమిత్తం బయటికి వెళ్లాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాహనదారులను సైతం కుక్కలు వెంబడిస్తూ దాడులకు దిగుతున్న ఘటనలున్నా యి. 2024లో పశుగణన ప్రకారం జిల్లాలో 20వేల వరకు వీధి కుక్కలు ఉండగా, 10వేల వరకు పెంపుడు కుక్కలు ఉన్నాయి. అనధికార లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలోని 19 మునిసిపాలిటీల్లో 1,10,000వీధి కుక్కలు ఉన్నట్టు సమాచారం. మూడేళ్లుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 16వేల మంది వరకు కుక్కకాటుకు గురైనట్టు సమాచారం. ఇటీవల నల్లగొండ పట్టణంలో ఒక మహిళను, మరో యువకుడిని కుక్కలు గాయపరిచిన విషయాన్ని మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్‌సీ) సుమోటాగా కేసును స్వీకరించింది. ఈనెల 22వ తేదీలోగా పూర్తి వివరణ ఇవ్వాలని మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కోరారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు

- మిగతా 8వ పేజీలో...

కుక్క కరిచిన వెంటనే శుభ్రంగా కడగాలి..



కుక్క కరిచిన వెంట నే కరిచిన చోట శుభ్రంగా నీటితో కడగాలి. అనంతరం సమీపంలో ని ఆసుపత్రికి తీసుకెళ్లి వ్యాక్సిన్‌తో ఎటు గాయం చుట్టూ ఇమ్యూనో గ్లాబ్యూ లిన్స్ ఇంజక్షన్ వేయించాలి. ఎట్టి పరిస్థితుల్లో గాయానికి ఎలాంటి కట్టు కట్టకూడదు. షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు యాంటీబయాటిక్ ఇంజెక్షన్ తీసుకోవాలి. కుక్క కరిచిన తర్వాత వ్యాక్సిన్ ఐదు డోసులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది కరచిన రోజుతో పాటు మూడో రోజు, ఏడో రోజు, 14వ రోజు, 28వ రోజు వ్యాక్సిన్ తీసుకోవాలి.

- డాక్టర్ పి.విఠల్‌రెడ్డి, ఎండీ, జనరల్ ఫిజీషియన్

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

జిల్లాలో వీధి కుక్కలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి తరలింపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఈ నెల 18న బీఆర్ఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో యాంటీరేబిస్ ఇంజక్షన్లు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ని ల్వ ఉంచాలని కోరారు. వీధి కుక్కల దాడిలో గాయపడిన వారి ఆస్పత్రి ఖర్చులను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీధి కుక్కలతో ప్రజలు రోడ్డు పైకి రావాలంటే భయపడుతున్నారని, వీధి కుక్కలకు ప్రత్యేకంగా ప్రభుత్వమే ఒక షెడ్డు ఏర్పాటు చేసి అందులో సాకేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇకపై సన్న బియ్యం సంచుల్లో..

బ్యాగులపై సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలు

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించే సన్నబియ్యం సరఫరా సెప్టెంబరు మాసం నుంచి కొత్త పంథాలో సాగనుంది. వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు బియ్యాన్ని ప్రత్యేకంగా తయారుచేసిన సంచుల్లో అందించనున్నారు. పర్యావరణహితంగా గుడ్డ, కాగితంతో తయారు చేసిన చిన్న సంచుల్లో బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

- (ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ టౌన్)



పర్యావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా ఆహార భద్రత లబ్ధిదారులకు ప్రత్యేక సామగ్రితో తయారు చేసిన బ్యాగుల్లో బియ్యాన్ని అందించేందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్లాస్టిక్ సంచుల వినియోగం తగ్గించడంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించుకునేలా తయారు చేయించిన బ్యాగులను ఆహార భద్రత లబ్ధిదారులకు అందించనున్నారు.లబ్ధిదారుల కుటుంబంలో సభ్యుడికి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేయనున్న చేయనున్నారు. దీంతో ప్రత్యేక సంచులను ఆరుకిలోల ప్యాకింగ్‌తో సిద్ధంచేసిన బియ్యాన్ని జిల్లాలోని స్టాక్ పాయింట్లకు ఇప్పటికే చేర్చినట్టు సమాచారం. అయితే కొన్ని కేంద్రాలకు బియ్యం నింపిన సంచులు సరఫరా జరగగా, మరి కొన్ని స్టాక్ పాయింట్లకు బియ్యం వేరుగా, క్లాత్ బ్యాగులు వేరుగా అందినట్లు తెలిసింది.

సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలతో

ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ బియ్యాన్ని అందించే సంచులపై సీఎం, డిప్యూటీ సీఎం, పౌరసరఫరాలశాఖ మంత్రి ఫొటోలు ముద్రించి ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలను వస్త్ర సంచులపై ఒక వైపున ముద్రించగా, మరో వైపున హస్తం పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాల వివరాలను ముద్రించారు. మాజీ ప్రధాని ఇందిర ఫొటో, కింద 'అందరికీ సన్న బియ్యం, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం' అనే కాప్షన్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అని ముద్రించారు.

వీరికి కూడా

పాత రేషన్ కార్డుదారులతో పాటు నూతనంగా...

మిగతా 8వ పేజీలో...

థర్మల్ నిర్వాసితులకు 22న ఉద్యోగ నియామక పత్రాలు

ప్రజాభవన్‌లో పంపిణీచేయనున్న డిప్యూటీ సీఎం భట్టి



రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు నింపేందుకు భూములు ఇచ్చి నిర్వాసితులైన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చే ప్రక్రియలో మరో ముందడుగు పడింది. ఈ నెల 22న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వాసిత కుటుంబసభ్యులకు ఉద్యోగ నియామక పత్రాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందించనున్నారు.

- (ఆంధ్రజ్యోతి,దామరచర్ల)

దశాబ్దం క్రితం మండలంలోని వీర్లపాలెం గ్రామ శివారులో ప్రభుత్వం యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమ పేరుతో 4వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌కు శ్రీకారం చుట్టింది. పరిశ్రమ కోసం 4,676 ఎకరాల భూములను రైతుల నుంచి సేకరించింది. భూములు కోల్పోయిన రైతులకు పరిహారంతోపాటు పరిశ్రమలో ఉద్యోగం కల్పిస్తామని నాడు హామీ ఇచ్చింది. ఇక్కడ 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో మొత్తం ఐదు యూనిట్లు ఏర్పాటుచేస్తుండగా, వాటిలో గతఏడాది చివరిలో సీఎం రెండో యూనిట్‌ను,ఈనెల 1న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఒకటో యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. మరో మూడు యూనిట్ల పనులు తుది దశకు చేరాయి.

రెండు గ్రామాలకు ఉద్యోగాలు...

పరిశ్రమ ఏర్పాటుతో మండలంలోని మోదుగులకుంట, కపూరతండా గ్రామాలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. ఇళ్లతోపాటు భూములు కోల్పోయిన తండావాసులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద నివాస గృహాలు నిర్మించి కేటాయించారు. కాగా, రెండు నెలల క్రితం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం 112 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించగా వారు విధుల్లో చేరారు. ఈ తండాలకే చెందిన మరో 21 మందికి వివిధ కారణాలతో నియామకం పెండింగ్‌లో ఉంది. మిగతా గ్రామాల నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చింది. మొత్తం 365 మంది సర్టిఫికెట్లను గతంలో వెరిఫికేషన్ చేశారు. ఈ నెల 15 తరువాత ఉద్యోగ నియామకపత్రాలు అందిస్తామని యూనిట్-1 ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు హామీ ఇచ్చారు. అందులో భాగంగా వారికి ఈనెల 22న హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం, జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ సమక్షంలో ఉద్యోగ నియామక పత్రాలు అందించనున్నట్టు సమాచారం.

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏఆర్.నగర్‌లో ఆమె పర్యటించారు. గత ఏడాది ఇక్కడే అధికంగా డెంగీ కేసులు నమోదవడంతో కలెక్టర్ ఏఆర్.నగర్‌లో పర్యటించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఎలాంటి డెంగీ కేసులు నమోదు కాలేదు. కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో మురుగు కాల్వలు, ఇళ్లను పరిశీలించారు. కాలనీలో ఓపెన్ డ్రైనేజీ విధానం ఉండటంతో వాటిని మూసివేయాలని మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం వార్డులో జ్వర సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బందితో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ లైన్‌వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. లైన్‌వాడలో జనాభా ఎక్కువగా ఉన్నందున మరో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్‌అహ్మద్, లైన్‌వాడ డాక్టర్ ఇంతియాజ్, ఉన్నారు.



ఏఆర్‌నగర్‌లో డ్రైనేజీని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

అవసరం ఉంటేనే యూరియా ఇవ్వాలి

అవసరమున్న ప్రాంతాలకే యూరియాను ఇవ్వాలని, అనవసరమైన చోట డంప్ చేయవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణం, గోదామును ఆమె తనిఖీ చేశారు. యూరియా, ఇతర ఎరువుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ అధికారులు రైతుల అవసరం మేరకే యూరియా ఇవ్వాలని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు, తహసీల్దార్ కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తరువాతే కేటాయించాలన్నారు. యూరియాను ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ కలెక్టరేట్): గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అంతా సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందే విగ్రహాల కొలతలు సహా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడేలా చూడాలన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవర్ మాట్లాడుతూ, ప్రతీ విగ్రహాన్ని పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండపాల వద్ద రాత్రి సమయంలో ఒకరు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు హాఫీజ్‌ఖాన్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఏసీపీ మౌనిక, ఆర్డీవోలు అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎవ్వరినీ కించపరచలేదు : కలెక్టర్

'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఎవ్వరినీ తాను కించపరచలేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రజావాణి'కి వచ్చిన వారిని ఎన్నడూ అవమానించలేదని, అందరితో మర్యాద పూర్వకంగానే మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తున్నట్టు కలెక్టర్ స్పష్టం చేశారు.

మానవాళికి మేలు చేసే మొక్కలను నాటాలి

జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్



మొక్క నాటుతున్న జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్

నల్లగొండ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మానవాళికి మేలు చేసే మొక్కలను నాటి, పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. మంగళవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్యకర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాలతో వాతావరణ అసమతుల్యత ఏర్పడుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అంతా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలన్నారు. ఆర్డీవో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, తమ కార్యాలయంలో మొక్కల పెంపకంతో పాటు, వాన నీటి సంరక్షణ, నీటి నిల్వ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగా ఇంకుడుగుంతలను తవ్వించామన్నారు. కార్యాలయ ఆవరణ మొత్తం పూలు, పండ్ల మొక్కలు నాటేందుకు నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో విజయానికి కృషి చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం



నియామక పత్రాలు అందజేస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన పదాధికారులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కమిటీలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 70శాతం వరకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బీజేపీ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. బీసీలకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని, ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడానికి రాహుల్‌గాంధీకి ఒక బీసీ అభ్యర్థి దొరక్కపోవడం విచాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, మండల వెంకన్న, మైల నర్సింహ, పకీర్ మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దేవేందర్ యాదవ్, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను క్లియర్ చేయాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ సమీక్షలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో నాణ్యమైన విచారణ చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జ్‌షీట్ వరకు ప్రతీ విషయాన్ని పరిశోధన చేయాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని, నేర విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలన్నారు. సైబర్‌క్రైం, డయల్ 100 వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వినాయక చవితి, మిలాదున్ నబీ పండుగల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి సేవా పతకాలను అందజేశారు. సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు శివరాంరెడ్డి, రాజశేఖర్‌రాజు, రవికుమార్, డీఎస్పీ లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఓట్లను, సంపదను దోచుకుంటున్న పాలకులు

యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి | సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అధికారం కోసం ఓట్లను, కార్పొరేట్లకు అప్పగించేందుకు దేశ సంపదను పాలకులు దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఈసీని మచ్చిక చేసుకుని, అధికారం అడ్డుపెట్టుకుని బీహార్‌లో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందన్నారు. 65లక్షల ఓటర్లను తొలగించడాన్ని సీఈసీ సమర్థించుకోవాలని చూడటం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ పూర్తిస్థాయిలో ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమ చైతన్యం కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, రాష్ట్రంపై కేంద్రం వివక్షను విడనాడాలన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి ఇబ్బందులు తొలగించాలని కోరారు. సాగర్ ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉన్నందున ఎడమకాల్వకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీశ్‌చంద్ర, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, తిరుపతి రాంమూర్తి, శశిధర్‌రెడ్డి, భవాండ్లపాండు, రెమిడాల పరుశరాములు, కరీం, నాగేశ్వర్‌రావునాయక్, రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇంటర్నెట్ సేవలకు అంతరాయం

● హైదరాబాద్‌లో కేబుల్ వైర్ల తొలగింపుతో యాదాద్రి జిల్లాలో నిలిచిన సేవలు

భువనగిరి టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఇంటర్నెట్‌తో పాటు టీవీ ప్రసారాలకు అంతరాయం ఏర్పడింది. సోమవారం హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో శ్రీకృష్ణుడి రథయాత్ర సందర్భంగా విద్యుదాఘాతంతో ఐదుగురు మృతి చెందిన విషయం విదితమే. హైటెన్షన్ విద్యుత్ వైర్ల మధ్య నిరుపయోగంగా ఉన్న ఓ కేబుల్ వైర్ ముక్కనే ఘటనకు ప్రధాన కారణమని తేలడంతో మంగళవారం హైదరాబాద్‌లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. విద్యుత్ వైర్లకు సమీపంలోని కేబుల్ వైర్లను జీహెచ్‌ఎంసీ, ట్రాన్స్‌కో సిబ్బంది తొలగించారు. దీంతో కేబుల్స్ ద్వారా జిల్లాకు ప్రసారం కావాల్సిన ఇంటర్నెట్, టీవీ ప్రసారాలకు అంతరాయం ఏర్పడింది. ఫలితంగా బ్యాంకింగ్ తదితర సేవలలో జాప్యం నెలకొంది. అలాగే వర్క్‌ఫ్రం హోం చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. టీవీ ప్రసారాలు రాకపోవడంతో వీక్షకులు అసహనానికి గురయ్యారు. దీంతో ఆపరేటర్స్‌కు వినియోగదారుల నుంచి ఫోన్ కాల్స్ వెల్లువెత్తాయి. జరిగిన పరిణామాలను వివరిస్తూ ఒక రోజులో సేవలను పునరుద్ధరిస్తామని సర్దిచెప్పారు.

ఆయకట్టులో యూరియాకు కటకట

● ఇటీవలి వర్షాలతో ఊపందుకు సాగు

● సాగర్ ఆయకట్టుతో పాటు బోరుబావుల కింద పనులు ప్రారంభం

● హుజూర్‌నగర్ డివిజన్‌లో 25 వేల టన్నులకు 5 వేల టన్నులే సరఫరా

(ఆంధ్రజ్యోతి-హుజూర్‌నగర్)

నాగార్జునసాగర్ ఆయకట్టులో యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. సూర్యాపేట జిల్లాలో డిమాండ్‌కు తగ్గట్టుగా యూరియా సరఫరా చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలోని సాగర్ ఆయకట్టు కింద సుమారు 3.5 లక్షల ఎకరాలు, బోరు బావుల కింద 1.70 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేస్తున్నారు. కాగా హుజూర్‌నగర్ డివిజన్‌లో ఎన్నెస్పీ కింద 90 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా బోరు బావులు, చెరువుల కింద మరో లక్ష ఎకరాల ఆయకట్టు ఉంది. ఎంబీ కెనాల్ పరిధిలోని మునగాల హెడ్‌రెగ్యులేటర్ నుంచి చింతిర్యాల మేజర్ వరకు 1.12 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇటీవల వరుసగా వర్షాలు కురియడంతో బోరుబావుల కింద కూడా పెద్దఎత్తున సాగును ప్రారంభించారు. ఒక్క హుజూర్‌నగర్ డివిజన్‌లోనే 1.90 లక్షల ఎకరాలకు 25వేల టన్నుల యూరియా అవసరం ఉండగా ఆ మేరకు సరఫరా చేయడంలో యంత్రాంగం విఫలమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. కేవలం



ఐదు వేల టన్నులు మాత్రమే సరఫరా చేసినట్లు తెలుస్తోంది. దీంతో యూరి యా కొరత తీవ్రంగా రైతులను వేధిస్తోంది.

నెలలో 10 రోజులే..

సహకార సంఘాల ద్వారా యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. నెలలో 10 రోజులు మాత్రమే యూరియా సరఫరా చేస్తున్నారు. మిగిలిన 20 రోజుల్లో యూరియా అందుబాటులో లేదని, రోజుల తరబడి తిప్పుతున్నారని రైతులు వాపోతున్నారు. సహకార సంఘాల్లో యూరియా రూ.266లు ఉండగా బహిరంగ మార్కెట్‌లో రూ.450 నుంచి రూ.500ల వరకు విక్రయిస్తున్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదిలా ఉండగా హుజూర్‌నగర్ డివిజన్‌లో సుమారు 180 ఫర్టిలైజర్ దుకాణాలు ఉండగా యూరియా కొద్దిమంది వ్యాపారుల వద్దే లభ్యమవుతోంది. 80 శాతం మంది వ్యాపారులు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సహకార సంఘాలకు యూరియా సరఫరా కాకపోవడంతో పాటు బహిరంగ మార్కెట్‌లోనూ యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారు. ఎకరానికి రెండు బస్తాల చొప్పున యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి



రైతులకు సరిపడా యూరియా అందించాలి. అధిక ధరలకు విక్రయించడం సరైన విధానం కాదు. జిల్లాలో యూరియా కొరత నివారించడంలో అధికారులు విఫలమయ్యారు. సహకార సంఘాల ద్వారా పూర్తిస్థాయిలో రైతులకు యూరియా సరఫరా చేయాలి. రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.

పల్లె వెంకటరెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హుజూర్‌నగర్

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. బ్లాక్ మార్కెట్‌కు తరలించినా సహించేది లేదు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే యూరియా విక్రయించాలి. కృత్రిమ కొరత సృష్టిస్తే సహించం. రైతులకు సరిపడా యూరియా అందించేందుకు కృషి చేస్తాం.

రవీందర్‌నాయక్, ఏడీఏ, హుజూర్‌నగర్

కొంతమంది భూస్వాములకే...

సహకార సంఘాల్లోని కొంతమంది అధికారులు భూస్వాములకే యూరియా విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. డివిజన్‌లోని కొన్ని గ్రామాల్లో సహకార సంఘాల అధికారులకు అనుకూలంగా ఉండే బడా భూస్వాములకు ఎకరాలతో సంబంధం లేకుండా ఒక్కొక్కరికి 50 నుంచి 100 బస్తాల వరకు విక్రయించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులకు మాత్రం యూరియా సరఫరా చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. సహకార సంఘాలలో పనిచేస్తున్న సిబ్బంది సైతం సీఈవోల సహకారంతో యూరియాను అనుకూలమైన వ్యక్తులకు విక్రయిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అండదండలు ఉన్న కొంతమంది వ్యాపారులు సిండికేట్‌గా మారి యూరియాను అధిక ధరలకు విక్రయించడంతో పాటు కొంతమందికి మాత్రమే యూరియా విక్రయించాలనే నిబంధన పెట్టుకున్నట్లు తెలిసింది.

చిలుకూరులో వికసించిన బ్రహ్మకమలం



చిలుకూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలోని షేక్ సలీం ఇంట్లో అరుదైన బ్రహ్మకమలం వికసించింది. గ్రామానికి చెందిన ప్రతి ఒక్కరూ ఈ పుష్పాన్ని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. బ్రహ్మ పుష్పం ఏడాదికి ఒక్కసారి మాత్రమే శ్రావణ మాసంలో వికసిస్తుందంటున్నారు. బ్రహ్మపుష్పంపై కోరికతో నర్సరీ నుంచి తెచ్చి ఇంట్లో పెంచినట్లు షేక్ సలీం తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో గృహిణి ఆత్మహత్య



మాధవి(ఫైల్‌ఫొటో)

భువనగిరి రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ గృహిణి ఆత్మహత్యకు పాల్పడింది. మంగళవారం ఈ సంఘటన వెలుగుచూసింది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఈర్లపల్లి మాధవి(35) ఆర్థిక ఇబ్బందులు, కుటుంబకలహాల నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుంది. మంగళవారం ఉదయం ఇంటికి వచ్చిన భర్త ఈర్లపల్లి నర్సింహ గమనించి ఆమెను హుటాహుటిన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి ఎస్‌హెచ్‌వో అనిల్‌కుమార్ తెలిపారు. భర్త నర్సింహ ట్యాక్సీ నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మాధవికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

వర్షానికి కూలిన పెంకుటిల్లు



బొమ్మలరామారం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని మల్యాల గ్రామంలో పెంకుటిల్లు కూలింది. గ్రామానికి చెందిన బేతాళ మన్నెమ్మ కుటుంబం కొన్నేళ్లుగా పెంకుటిల్లులో జీవనం కొనసాగిస్తోంది. పేదరిక కుటుంబం కావడంతో ఇల్లు కట్టే స్తోమత లేకపోవడంతో శిథిలావస్థలో ఉన్న ఇంటిపైన వాన నీళ్లు ఇంట్లోకి రాకుండా కవర్ కప్పుకొని జీవనం సాగిస్తున్నారు. వరుసగా కురిసిన వర్షానికి మంగళవారం సాయంకాలం ఇల్లు నేలమట్టం అయిందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తనను ఆదుకోవాలని కోరింది.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఆలేరు రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్‌ఐ యాలాద్రి తెలిపారు. సోమవారం రాత్రి తమ పోలీసులు కొలనుపాకలోని పెద్దవాగు నుంచి మూడు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేశామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మృత్యువులోనూ వీడని స్నేహం

చింతపల్లి మండలంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

చింతపల్లి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : వారిద్దరూ స్నేహితులు. హైదరాబాద్‌లో గొర్రెల కొనుగోలు కోసం డీసీఎంలో వస్తున్నారు. మలుపు వద్ద ఆగి ఉన్న లారీని డీసీఎం ఢీకొన్న ఘటనలో ఇద్దరూ మృతి చెందారు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పోలేపల్లిరాంనగర్ సమీపంలో మంగళవారం జరిగింది. ఎస్‌ఐ రాంమూర్తి తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తికి చెందిన ఎండీ అబ్దుల్ ఖాదర్‌ఖురేషీ(65) అతడి స్నేహితుడు మహమ్మద్ ఖాజామొహినొద్దీన్(56) గొర్రెల వ్యాపారం చేస్తూ జీవితం సాగిస్తున్నారు. గొర్రెల కొనుగోలు కోసం మంగళవారం ఇద్దరు కొండమల్లేపల్లిలోని తెలిసిన వారి వద్దకు వచ్చి మాట్లాడుకుని హైదరాబాద్‌కు బయలుదేరారు. కాగా కొండమల్లేపల్లిలో పరిచయస్తులైన షేక్ హుస్సేన్, నజీర్, మహమ్మద్ ఖలీం, షేక్ వాజీద్‌తో కలిసి హైదరాబాద్‌కు డీసీఎంలో బయలుదేరారు. ఈ క్రమంలో పోలేపల్లిరాంనగర్ మైసమ్మ ఆలయ సమీపంలో మూలమలుపు వద్ద రోడ్డుపై నిర్లక్ష్యంగా లారీని డీసీఎం వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో అబ్దుల్ ఖాదర్‌ఖురేషీ, మహమ్మద్ ఖాజామొహినొద్దీన్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. డ్రైవర్‌తో పాటు నలుగురికి గాయాలయ్యాయి. మహమ్మద్ అబ్దుల్‌ఖురేషీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం

సాగర్-హైదరాబాద్ ప్రధాన రాష్ట్ర రహదారిపై ఎలాంటి హెచ్చరికలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై లారీ నిలపడంతోనే ప్రమాదం జరిగి ఇద్దరు దుర్మరణం చెందారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఇద్దరు స్నేహితులు మృతి చెందారు. మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మూలమలుపుల వద్ద ఆర్‌అండ్‌బీ, పోలీసులు వెంటనే చొరవ తీసుకుని ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేస్తే ప్రమాదాలను నివారించవచ్చని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

భువనగిరిలో మళ్లీ అబార్షన్ల కలకలం

భువనగిరి టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలో మరోమారు అబార్షన్ల కలకలం నెలకొంది. సోమవారం రాత్రి జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఓ ఆసుపత్రిలో గర్భిణికి అబార్షన్ చేస్తున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు తనిఖీలు చేశారు. స్కానింగ్ రిపోర్టులను స్వాధీనం చేసుకొని గర్భిణి కుటుంబసభ్యులను ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా వైద్య శాఖ అధికారులు ఆసుపత్రిని సందర్శించి తనిఖీలు చేశారు. అయితే లోతైన విచారణ జరిపి చర్యలు తీసుకోనున్నట్లు పోలీస్, వైద్య శాఖ అధికారులు తెలిపారు. అయితే గత నెలలో మరో ప్రైవేట్ ఆసుపత్రిలో నెలలు నిండిన ఇద్దరు గర్భిణులకు అబార్షన్లు చేసిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.


సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలి



అభివాదం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నాయకులు

సూర్యాపేటటౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఓ కల్యాణమండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కేసులకు, పోలీస్ తూటాలకు భయపడకుండ రాష్ట్రం ఏర్పాటు సాధన ధ్యేయంగా పాల్గొన్నామన్నారు. తెలంగాణ ఉద్యమకారులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలం, నాలుగు గదుల ఇళ్ల నిర్మాణం, రూ.30వేల పింఛన్ కల్పించాలని, తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులుయాదవ్, నాయకులు చంద్రన్న, ప్రసాద్, కిస్టోఫర్, లావణ్య, అంజలికుమారి, బొమ్మిడి లక్ష్మీనారాయణ, హరిప్రసాద్, తుల్జారెడ్డి, శంకర్‌రావు, లారా, యాదగిరి, యూసుఫ్, లక్కపాక కృష్ణ, సౌనయ్య, గంగయ్య, రామచంద్రయ్య, గోనె విజయ, లక్ష్మమ్మ, దేవిక, ఉమ, ఎల్లమ్మ, సుజాత, సయ్యద్, లింగయ్య, రమేష్, తన్నీరువాసు, సత్యనారాయణ, చామకూరి నర్సయ్య, అబ్దుల్ కరీం, మాద శ్రీనివాసరావు, సుజి, రాములు, వెంకన్న పాల్గొన్నారు.

రైతుల కోసం అధునాతన ప్యాడీ క్లీనర్లు



సూర్యాపేటలో అధునాతన ప్యాడీక్లీనర్లను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి

భానుపురి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : ధాన్యంలోని చెత్తాచెదారం, తాలు లేకుండా వేరు చేయడానికే అధునాతన ప్యాడీ క్లీనర్లను ప్రభుత్వం తీసుకువచ్చిందని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట మార్కెట్‌లో అధునాతన ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లతో రైతులకు డెమో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణారెడ్డి, డీఎస్‌వో మోహన్‌బాబు మాట్లాడుతూ ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్లలో ప్యాడీక్లీనర్లను వచ్చే సీజన్‌కు అందుబాటులో ఉంచుతామన్నారు. సుమారు 300 వరకు ప్యాడీ క్లీనర్లను సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సంతోష్‌కుమార్, మార్కెట్ కార్యదర్శి ఫసియొద్దీన్, యూడీసీ ఖాసీం, బోనాల రవీందర్, కక్కిరేణి చంద్రశేఖర్, మార్కెట్ డైరెక్టర్లు ఆర్తి కేశవులు, పచ్చిపాల వెంకన్న ఉన్నారు.

తిరుమలగిరి : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌లో సెమీ ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్‌ను అందుబాటులో ఉంచినట్లు మార్కెట్ కార్యదర్శి సురేష్ తెలిపారు. మంగళవారం మార్కెట్ యార్డులో యంత్రం పనితీరును పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్, సూపర్‌వైజర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



నవీన్ మృతదేహం

వలిగొండ / మోత్కూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి) : ఒక్కగానొక్క కుమారుడు తన కుటుంబానికి ఆసరాగా ఉంటాడనుకుంటే చేపల వేటకు వెళ్లి దుర్మరణం చెందిన విషాద ఘటన మంగళవారం జరిగింది. ఎస్‌ఐ యుగేందర్‌గౌడ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటయ్య, సాలమ్మ దంపతుల కుమారుడు శివరాత్రి నవీన్(24) డిగ్రీ వరకు చదివాడు. స్థానికంగా పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్నాడు. సోమవారం తన తల్లి వద్ద 100 రూపాయలు తీసుకుని ఆ గ్రామానికి చెందిన మరో 10 మంది మిత్రులతో కలిసి చేపల వేటకు బయలుదేరాడు. వలిగొండ మండలం వెలువర్తి గ్రామ పరిధిలోని బ్రాహ్మణచెరువు నుంచి వర్షం నీరు అలుగుపోస్తుంది. ఆ చెరువు నుంచి నర్సయ్య గూడెం చెరువు వరకు కాల్వ ఉంది. ఆ కాల్వలో మిత్రులతో కలిసి నవీన్ చేపలు పడుతున్నాడు. అదే రోజు సాయంత్రం 4-30 నిమిషాలకు ప్రమాదవశాత్తు కాలు జారి కాల్వలో అలుగు పోసే వద్ద పడిపోయాడు. నవీన్‌తో వచ్చిన వారు తమతో తెచ్చుకున్న వలను అతడికి అందించి రక్షించే ప్రయత్నం చేశారు. వరద నీటి ప్రవాహం ఉధృతంగా ఉండడంతో దానికి తోడుగా ఆ కాల్వలో కంప చెట్లు, గుర్రపు డెక్క ఆకు ఉండడంతో అతడి ఆచూకీ లభ్యం కాలేదు. వెంటనే కుటుంబ సభ్యులు, పోలీస్‌లకు సమాచారం అందించారు. స్థానికుల సహాయం, ఫైర్ సిబ్బంది, రెస్క్యూ టీం బృందం కలిసి అర్ధరాత్రి వరకు వెతికినా నవీన్ ఆచూకీ లభించలేదు. తిరిగి మంగళవారం తెల్లవారు జాము నుంచి గాలింపు చర్యలు ముమ్మరం చేయగా ఉదయం 7-30 నిమిషాలకు బ్రాహ్మణచెరువు అలుగు నుంచి సుమారు కిమీ దూరంలో ఒక చెట్టుకు మృతదేహం చిక్కుకొని కనిపించింది. మృతదేహానికి రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. నవీన్ తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇదిలా ఉండగా నవీన్ స్వగ్రామం యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించగా మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేశారు.

మర్యాల చెరువుకుంటలో గల్లంతు



నందులాల్

బొమ్మలరామారం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో మంగళవారం ఈత కోసం వెళ్లిన ఓ వలస కార్మికుడు చెరువు కుంటలో పడి గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొమ్మలరామారం మండలంలో మర్యాల గ్రామ సమీపంలోని బాలాజీ స్టోన్ క్రషర్ వద్ద ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సుమారు 30 మంది వలస కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో ఐదుగురు కార్మికులు మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో స్టోన్ క్రషర్ సమీపంలోని చెరువు కుంటలో ఈత కోసం వెళ్లారు. ఐదుగురిలో నందులాల్(24) తోటి కార్మికులతో కలిసి ఈత కొడుతుండగా చెరువు కుంటలోనే మునిగిపోయాడు. అతడి కోసం తోటి కార్మికులు వెతకగా ఆచూకీ లభ్యం కాలేదు. తోటి కార్మికుడు గల్లంతు కావడంతో స్టోన్ క్రషర్ యజమానికి సమాచారమిచ్చారు. వెంటనే వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌కి సమాచారం ఇవ్వగా ఎస్‌ఐ బుగ్గ శ్రీశైలం సంఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే స్థానిక గజ ఈతగాళ్లతో గల్లంతైన వ్యక్తి కోసం వెతికించారు. అయినా ఫలితం లేకపోవడంతో ఫైర్ సిబ్బందిని పిలిపించి మధ్యాహ్నం నుంచి సాయంకాలం వరకు వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. గల్లంతైన వ్యక్తి ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని ఘాజీపూర్ జిల్లా కసిమాబాద్ మండలం మందుగాపూర్ గ్రామానికి చెందిన వాడుగా పోలీసులు తెలిపారు. రాత్రి 7 గంటల అనంతరం వెలుతురు లేకపోవడంతో తిరిగి బుధవారం ఉదయం నుంచి వెతికే ప్రయత్నాలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గల్లంతైన విషయాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు అక్కడి నుంచి బయలుదేరినట్లు కార్మికులు తెలిపారు.

భువనగిరి పెద్దచెరువుకు జల కళ




వరుసగా కురుస్తున్న వర్షాలతో యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పెద్దచెరువు జల కళను సంతరించుకుంటోంది. రెండు రోజుల క్రితం వడపర్తి వద్ద రాచకాల్వ నుంచి నీటిని విడుదల చేయడంతో చెరువులోకి పెద్దమొత్తంలో వరద నీరు చేరుతోంది. నీటిప్రవాహం కొనసాగితే త్వరలో చెరువు అలుగు పోస్తుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

(ఆంధ్రజ్యోతి-భువనగిరి టౌన్)

వివేకానందుడి మాటలే స్ఫూర్తిగా..

● పదేళ్లుగా రక్తదానం చేస్తున్న ఆరోగ్యమే మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

● ఇతర యువకుల సాయంతో రక్తదాన శిబిరాలు

● పదేళ్లుగా 5,600 మందికి రక్తదానం

స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఎంతోకొంత చేయాలనే తలంపుతో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని కొంతమంది యువకులు సంఘటితమయ్యారు. యువతరం కలిసి నడిస్తే ఎలాంటి సమస్యనైనా పరిష్కరించవచ్చనే సంకల్పంతో ఆరోగ్యమే మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ దశాబ్దకాలంగా 5,600 మందికి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకుంది. రాత్రయినా, పగలైనా బాధితులకు రక్తదానం చేస్తూ ఇతర యువకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి-హుజూర్‌నగర్)





రక్తదానం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న ఆరోగ్యమే-మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, రక్తదానం చేస్తున్న యువకులు

హుజూర్‌నగర్‌లో ఆరోగ్యమే-మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ పేరుతో 2015లో రక్తదానాన్ని ప్రారంభించిన 10 మంది యువకులు అప్పటి నుంచి సుమారు 5,600 మంది ప్రమాద బాధితులకు, ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. పట్టణంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న పలువురు యువకులు వారి వృత్తిని చేసుకుంటూనే ఎదుటి వారికి సేవచేయాలనే సంకల్పంతో పదేళ్లుగా రక్తదానం చేస్తూ ఇతరుల చేత రక్తాన్ని దానం చేయిస్తున్నారు. ఆరోగ్యమే-మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ సభ్యులుగా ఒక్కటైన శీలం వెంకీ, కొట్టు శేఖర్, అల్వాల ఉపేందర్, గొడుగు మణికుమార్, గండు మధు, ఎం. దుర్గ, శ్యామ్, వీరేందర్, ఎం.నరేష్, లింగయ్యలు ఎంతోమందికి రక్తదానం చేశారు. వారితో పాటు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదేళ్లుగా వేలాది మందికి రక్తదానం చేయిస్తున్నారు. రక్తదానంలో యువకులను భాగస్వాములను చేస్తున్నారు. రోడ్డు ప్రమాద కేసులు, గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి తలసేమియా వ్యాధితో ఇబ్బంది పడేవారికి రక్తదానం చేస్తున్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రతినెలా 15 నుంచి 20 మందికి స్వచ్ఛంద సంస్థ నుంచి రక్తదానం చేస్తున్నట్లు యువకులు తెలిపారు. హుజూర్‌నగర్‌తో పాటు ఈ ప్రాంతంలోని రోగులు ఖమ్మం, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్లి మరీ వారికి ఉచితంగా రక్తదానం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారు రక్తదానం చేసిన అనంతరం బాధితులు దారి ఖర్చులకు డబ్బులు ఇచ్చినా తీసుకోకుండా ఉచితంగా రక్తదానంచేసి గొప్ప మానవత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. దూరమైనా, భారమైనా, ఏ సమయంలోనైనా ఆపదలో ఉన్నామని ఫోన్ చేస్తే అక్కడికి వెళ్లి మరీ రక్తదానం చేసి బాధితులకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్నారు. పట్టణంలో అనేకసార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించి ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. సమాజంలో యువత సన్మార్గంలో నడిచేందుకు కృషి చేస్తున్నామని ఆరోగ్యమే-మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

బాధితులకు భరోసాగా ఉంటాం



ఆపదలో ఉన్న బాధితులకు భరోసాగా ఉంటాం. ఏ గ్రూప్ రక్తం కావాలన్నా, రాత్రయినా, పగలైనా ఫోన్ చేస్తే గంటలో వచ్చి రక్తదానం చేసి వెళతాం. పదేళ్లుగా వేలాదిమందికి సంస్థ ఆధ్వర్యంలో 10 మంది యువకులం కలిసి రక్తదానం చేయించాం. తమ సంస్థ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు వస్తున్నారు.

శీలం వెంకీ, ఆరోగ్యమే-మహాభాగ్యం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, హుజూర్‌నగర్

26 గేట్ల నుంచి సాగర్ నీటి విడుదల



నాగార్జునసాగర్ 26 గేట్ల నుంచి దిగువకు విడుదల అవుతున్న నీరు

నాగార్జునసాగర్, కేతేపల్లి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మంగళవారం వరద పోటెత్తింది. ఎగువనుంచి 4,10,186 క్యూసెక్కుల వరద వస్తుండగా, 4,10,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450 టీఎంసీలు) కాగా, మంగళవారం సాయంత్రానికి 584.60 అడుగులుగా(296.2810 టీఎంసీలు) నమోదైంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 7,778 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 4,949 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 33,251 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 300 క్యూసెక్కులు, 26 క్రస్టుగేట్ల నుంచి 3,61,322 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మూసీకి కొనసాగుతున్న వరద ఉధృతి

హైదరాబాద్ నగరంతోపాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ రిజర్వాయర్‌కు 13,294.01క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి మట్టం 643అడుగుల గరిష్ఠస్థాయిలో ఉండడంతో ఎనిమిది గేట్లను ఎత్తి 12,770 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యంగల మూసీ ప్రాజెక్టు మంగళవారం సాయంత్రానికి 643అడుగులుగా(3.09టీఎంసీలు) నమోదైంది.

14 గేట్ల నుంచి పులిచింతల నీటి విడుదల

చింతలపాలెం: నాగార్జునసాగర్ నుంచి పులిచింతల ప్రాజెక్టుకు మంగళవారం రాత్రి ఏడు గంటల వరకు 3,86,807 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మూసీ నుంచి 11వేల క్యూసెక్కులు, క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వెయ్యి క్యూసెక్కుల వరద నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతోంది. దీంతో ప్రాజెక్టు 14 గేట్లు నాలుగు మీటర్ల మేర గేటు ఎత్తి 3,96,396 క్యూసెక్కుల నీరును క్రస్టు గేట్లు ద్వారా విద్యుత్ ఉత్పాదన ద్వారా 17000క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం పులిచింతల ప్రాజెక్టు నీటిమట్టం 166.4678 అడుగులు. ఉండగా. 3,35,360 టీఎంసీలు, మొత్తం ఇన్‌ఫ్లో 3,97,807 క్యూసెక్కులు, ఉండగా అవుట్‌ఫ్లో 4,13,395 క్యూసెక్కులుగా ఉంది.

సాగర్‌లో నిలిచిన లాంచీలు



ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో మంగళవారం లాంచీలు నిలిపివేశారు. జలాశయం మధ్యలో ఉన్న నాగార్జున కొండకు(శుక్రవారం మ్యూజి యానికి సెలవు) ప్రతిరోజూ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో లాంచీలు నడుపుతారు. కానీ మంగళవారం మ్యూజియం తెరవడానికి ఏపీ నుంచి ఆర్కియాలజీ విభా గానికి చెందిన ఉద్యోగులు వెళ్లక పోవడంతో తెలంగాణ లాంచీలు నాగా ర్జునకొండకు వెళ్లలేదని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. ఎగువ నుంచి వరద రాక ఉధృతంగా ఉండటంతో పాటు ఈదురు గాలులు వీస్తుండడంతో ఏపీ నుంచి నాగార్జునకొండకు లాంచీ వెళ్లలేక పోవడంతోనే ఆర్కియాలజీ ఉద్యోగులు వెళ్లలేదని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ లాంచీలను డౌన్ పార్కు వద్ద నుంచి విజయవిహార్ వెనక ఉన్న నూతన లాంచీ స్టేషన్ వద్ద నిలిపినట్లు పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

సర్కార్ దయతలిస్తే నిలువనీడ

- ఇప్పటికే దాతల సహాయంతో ఇంటి నిర్మాణం
- తల్లీకుమారుడికి ఇల్లు మంజూరు
- పాత గోడలు కూల్చితేనే ఇల్లు మంజూరంటున్న అధికారులు
- ఇందిరమ్మ ఇంటికి మొండి గోడలు అడ్డం..!
- కుమారుడు అంధుడు.. తల్లి వృద్ధురాలు



గోడలకే పరిమితమైన ఇంటి నిర్మాణం



పుట్టుకతోనే కుమారుడు అంధుడు. తల్లి వృద్ధురాలు.. తండ్రి 50 ఏళ్ల క్రితం తల్లితో విడిపోయి వేరే గ్రామంలో వేరుగా ఉంటున్నాడు. తల్లీకొడుకులు ఏ పనీ చేయలేదని స్థితిలో ఉండడంతో గ్రామస్థులే తలా ఓ చేయి వేసి నాలుగేళ్ల క్రితం గ్రామపంచాయతీ నుంచి 70గజాల స్థలాన్ని ఇప్పించారు. దాతల సహకారంతో సిమెంట్ ఇటుకలతో గోడల దశకు నిర్మాణం పూర్తయ్యేందుకు రెండున్నరేళ్లు పట్టింది. ఇల్లు పూర్తి కావాలంటే సాయం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు వీరికి ఆశా దీపంగా నిలిచింది. కానీ ఇందిరమ్మ ఇంటి మంజూరుకు నిబంధనలు వీరికి అడ్డంకిగా మారాయి.

- ఆంధ్రజ్యోతి, కట్టంగూరు

నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన వేములకొండ పార్వతమ్మ, ఆమె కుమారుడు సోమయ్యకు గ్రామంలో సెంటు భూమి కూడా లేదు. దీంతో వృద్ధురాలు తన తమ్ముడి ఇంట్లో కొడుకుతో కలిసి ఉంటోంది. రేషన్ ద్వారా వచ్చే బియ్యం.. ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్(ఇద్దరికి) వీరికి జీవనానికి ఆధారం.

వీరి దయనీయ పరిస్థితిని గుర్తించిన గ్రామస్థులు మానవతాదృక్పథంతో గ్రామ కంఠంగా ఉన్న 70గజాల భూమిని ఇంటి స్థలంగా ఇచ్చేలా చేశారు. అప్పటినుంచీ ఇప్పటి వరకు దాతల సహకారంతో మొదలుపెట్టిన ఇంటి నిర్మాణం సిమెంటు ఇటుకలతో కడుతున్న గోడల వద్దే ఆగిపోయింది. రెండున్నరేళ్లగా ఇంటి నిర్మాణం పూర్తి ముందుకు సాగలేదు. ఇదే సమయంలో వీరి అదృష్టం కొద్దీ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది.

ఇంటి నిర్మాణానికి అడ్డొచ్చిన నిబంధనలు

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ఆనందం ఆ తల్లీకొడుకులకు నిలుస్తుందా అనే సంశయంగా మారింది. ఇందిరమ్మ ఇంటి మంజూరుకు ఉన్న నిబంధనలు ఆటంకంగా మారాయి. ప్రస్తుతం నిర్మాణమై ఉన్న గోడలు కూల్చితే కాని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేమని అధికారులు తేల్చిచెబుతున్నారు. దీంతో కట్టిన ఇంటిని కూల్చలేక.. ఇందిరమ్మ ఇంటిని కట్టలేక ఈ తల్లీకుమారుడు పడుతున్న బాధ వర్ణనాతీతంగా ఉంది. ఇంటిపై కప్పుగా రేకులు వేసుకోలేని దీన స్థితిలో ఉన్న వీరికి నిబంధనలు కొంత మేర సడలించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మమ్ములను ఆదుకోండి



మా కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉంది. నేను పుట్టుక నుంచే గుడ్డివాడిని. నాతల్లి వృద్ధురాలు. మేము ఇద్దరమూ ఏం పనిచేయలేని పరిస్థితిలో ఉన్నాం. ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం,పెన్షన్‌తోనే జీవితం గడుపుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో మాఇంటి నిర్మాణానికి ప్రభుత్వం సహకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉన్న షరతుల నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి. మా దుస్థితిని గ్రహించి స్థానిక ఎమ్మెల్యే మమ్ములను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.

- వేములకొండ సోమయ్య, బాధితుడు

ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లాం

కలిమెర గ్రామానికి చెందిన వేములకొండ సోమయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. మంజూరైన ఇల్లు కట్టుకునేందుకు ఎంపిక చేసిన స్థలంలో గోడల వరకు నిర్మాణమై ఉన్న అసంపూర్తి ఇల్లు ఉంది. దీంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి నిబంధనలు ఒప్పుకోవు. వీరి దీన స్థితిని ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు దృష్టికి తీసుకెళ్లాను.

- గోలి ప్రసన్నరాణి, పంచాయతీ కార్యదర్శి.

ఉత్తరప్రదేశ్‌లో సాగర్ తరహా బుద్ధవనం

- నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని సందర్శించిన యూపీ టూరిజం అధికారులు





బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న యూపీ టూరిజం ప్రతినిధులు, యూపీలో నిర్మించనున్న బుద్ధవనం నమూనా

నాగార్జునసాగర్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనాన్ని ఉత్తరప్రదేశ్ పర్యాటక రంగానికి చెందిన ప్రతినిదులు మంగళవారం సందర్శించారు. ఉత్తరప్రదేశ్ కౌశాంబి జిల్లాలో యూపీ టూరిజం విభాగం నాగార్జునసాగర్ బుద్ధవనం తరహాలో సుమారు 10ఎకరాల విస్తీర్ణంలో బుద్ధుని జీవితాన్ని తెలిపే థీమ్ పార్క్ నిర్మించడానికి ప్రక్రియ ప్రారంభించింది. ఇందుకోసం యూపీ ప్రభుత్వం టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ ప్రాజెక్టుల కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఈ బాధ్యతలు అప్పజెప్పింది. ఈ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలేంద్రసింగ్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం బుద్ధవనాన్ని సందర్శించింది. బుద్ధవనంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. బుద్ధచరిత వనము, జాతక వనం, ధ్యానవనం, స్తూపవనం, మహాస్థూపం, ధ్యాన మందిరం, ఎంట్రన్స్ ప్లాజా మొదలగు విభాగాలను పరిశీలించి వాటి నిర్మాణ శైలిని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు బుద్ధవనం చేరుకున్న యూపీ బుద్ధవనం నిపుణుల బృందానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శైలేందర్‌సింగ్ మాట్లాడుతూ సిద్దార్థుడు మూడు సంవత్సరాల పాటు ఉత్తర ప్రదేశ్‌లోని యమునా నది తీరాన కౌశాంబి ప్రాంతంలో జ్ఞానసిద్ధి కోసం తపస్సు చేశారని, అంత ప్రసిద్ధమైన ప్రదేశంలో బుద్ధుడి థీమ్ పార్క్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నాగార్జునసాగర్‌లో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును మోడల్‌గా తీసుకుని బుద్ధ చరిత వనం, జాతక వనం, స్తూప వనం, ధ్యాన వనం, మహాస్తూపం, ఎంట్రన్స్ ప్లాజాను ఆకర్షణీయంగా నిర్మించనున్నట్లు తెలిపారు. మొదటగా రూ.80 కోట్లు వ్యయంతో ప్రాజెక్టును ప్రారంభించి వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తిచేసి బుద్ధపూర్ణిమ నాటికి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్కిటెక్చర్ రాహుల్, ఇంజనీర్ కళ్యాణ్ చంద్ర, స్థపతి గిరీశ్ తివారీ, ప్రాజెక్టు గైడ్ సత్యనారాయణ ఉన్నారు.

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

ఆత్మకూర్(ఎస్), ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎం) మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామవాసి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఉస్మానియా యూనివర్సిటీ చాన్స్‌లర్, గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ వి. నారాయణన్ నుంచి మంగళవారం హైదరాబాద్‌లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. 84వ స్నాతకోత్సవం సందర్భంగా ఆయనకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ సీనియర్ హెడ్ డాక్టర్ చెన్నప్ప నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రైవేట్ హాస్పటల్‌లో మెనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్, ఆసుపత్రిలో జరుగుతున్న పరిపాలన వ్యవహారాలే కాకుండా వాస్తవ పరిస్థితులపై పరిశోధనకు దయాకర్‌కు డాక్టరేట్ లభించింది. .

కల్మలచెర్వువాసికి డాక్టరేట్



గరిడేపల్లి: సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కల్మలచెర్వు గ్రామానికి చెందిన అమరారపు ప్రమోద్‌కుమార్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టా పొందారు. ప్రమోద్‌కుమార్ తండ్రి సైదులు గ్రామపంచాయతీ స్వీపర్‌గా పనిచేస్తూ కొడకును ఉన్నత చదువులు చదివించారు. ప్రొఫెసర్ అఖిల్ కారే పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్స్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మోడళ్లను ఉపయోగించి టెక్ట్స్ సారాంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రకటించారు.

రాచకొండ ఎత్తిపోతలకు నిధులు మంజూరు చేయాలి



జీపు జాతాను ప్రారంభిస్తున్న రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బూరుగు కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : రాచకొండ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. రాచకొండలో ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం చేపట్టాలని కోరుతూ సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జీపు జాత నిర్వహించారు. మండలంలోని గుడిమల్కాపురం, కోతులాపురం, అల్లందేవిచెరువు, సర్వేలు, మల్లారెడ్డిగూడెం, గుజ్జ గ్రామాల్లో జీపుజాత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాచకొండలో ఎత్తిపోతల పథకం చేపట్టాలని కోరుతూ సంస్థాన్‌నారాయణపురంలో ఈనెల 22న సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాచకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగు తాగునీటికి లభ్యత ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సదస్సుకు రైతులు ప్రజ లు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటోజు శ్రీనివాసాచారి, దోడ యాదిరెడ్డి. దోనూరు నర్సిరెడ్డి., గంగాదేవి సైదులు., ఎండీ పాషా. తుమ్మల నర్సిరెడ్డి ,దొంతగాని పెద్దలు బండారు నరసింహ, నరసింహపాల్గొన్నారు

ఏయూను నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్తాం



సమావేశంలో మాట్లాడుతున్న జేడీ ధర్మానాయక్

రామన్నపేట, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ (ఏయూ)లో వినూత్న కార్యక్రమాలు చేపట్టి దేశం లో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్తానని యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్, ప్రొఫెసర్ చక్రపాణి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం జేడీ ధర్మానాయక్ మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వం అంబేడ్కర్ ఓపెన్ యూని వర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. ఒకేసారి రెండు డిగ్రీ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిదన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ రహత్‌ఖానం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. చిన్నబాబు కౌన్సిలర్లు బి అమర్, టి. ప్రశాంత్, జె. నరేష్, ఎ. ఆంజనేయులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి : పీఆర్టీయూ

ఆలేరు రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : సీపీఎస్(కంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టమ్) విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసందుల మధుసూదన్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్‌లో నిర్వహిస్తున్న పెన్షన్ విద్రోహ దినాన్ని మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు మాదాని జోసెఫ్, ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, ఉపాధ్యాయులు చామల శ్రీధర్, సత్యవతి, పారిజాత, స్వేత, బిందు, లక్ష్మణ్, రవీందర్, నాగేశ్వర్‌రావు, నారెడ్డి దశమంతరెడ్డి, తదితరులు ఉన్నారు.

లక్ష్మీనారసింహుడికి లక్ష పుష్పార్చన



లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో మంగళవారం ఏకాదశి పూజలు, క్షేత్రపాలకుడికి నాగవల్లీ దళార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానాలయ ముఖమండపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సహస్రనామ పఠనాలు, వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమ రీతిలో గంటపాటు పూజ పర్వం కొనసాగింది. లక్ష్మీనరసింహుల సన్నిధిలో కొలువుదీరిన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనరసింహుడికి నిత్య కల్యాణం, నిత్యార్చనలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి వద్ద ఆంజనేయుడికి సహస్రనామ పఠనాలతో నాగవల్లీ దళార్చనలు నిర్వహించి హారతి ఇచ్చారు. ప్రధానాలయంలో స్వయంభువులకు నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను పాంచారాత్రగమశాస్త్రరీతిలో నిర్వహించారు. శివాలయంలో పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామికి ముఖ మండపంలోని స్ఫటికమూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం శైవాగమన పద్ధతిలో కొనసాగాయి. పాత గుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి ఆకుపూజ చేపట్టారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 25,82,490 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు.

వైభవంగా లక్ష్మీనృసింహుని కల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి లక్ష్మీనృసింహుని ఆలయంలో స్వామి వారి మంగళవారం కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం 11గంటలకు రాజ్యలక్ష్మీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, మహర్నివేదనలు నిర్వహించారు. క్షేత్రంలోని శివాలయంలో బ్రహ్మీముహూర్తంలో ఏకాదశ రుద్రాభిషేకం, పంచాయతన పూజలు అర్చకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్ కుమార్, ఈఓ సరికొండ నవీన్ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

జాలు వారుతున్న పత్తి

- చేలలో నీరు నిల్వకుండా చూడాలి
- మందులు పిచికారి చేయాలి : ఏవో



చౌటుప్పల్‌లో పత్తి చేలలో నిలిచిన నీరు

చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పదిరోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి చేలు జాలు వారుతోంది. వర్షపు నీటి నిల్వలతో పత్తి చేలు వాడిపోతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో 10,500 ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తున్నారు. అందులో రేగడి భూములతో పాటు తరి పొలాలలోని పత్తి చేలలోకి వర్షపు నీరు చేరడం ముప్పుగా పరిణమించింది. ఈ నీటిని వివిధ మార్గాల ద్వారా తొలగించడంతో పాటు వర్షాలు ఆగిపోగానే తగిన మందులను పిచికారీ చేయాలని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు రైతులకు సూచించారు. సకాలంలో సస్య రక్షణ చర్యలను చేపట్టి పత్తి చేలకు నష్టం జరగకుండా చూసుకోవాలని ఏవో తెలిపారు. అలాగే పత్తి చేలకు తెగుళ్ల సోకే పరిస్థితులు కనిపిస్తే వెంటనే క్లస్టర్‌లలోని ఏఈవోను సంప్రదించి తగిన సూచనలు, సలహాలు తీసుకోవాలని రైతులను ఏవో కోరారు.

మందులు పిచికారీ చేయాలి



వర్షాలు నిలిచి పోగానే రైతులు మందు పిచికారీ చేయాలి. ఎకరానికి కాపర్ ఆక్సీక్లోరైడ్ 500 గ్రాముల పౌడర్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పత్తిచేల వేర్లు తడిచే విధంగా చూడాలి. అలాగే 13-0-45 నీళ్లలో కరిగే పోషకాలను 200 లీటర్ల నీటిలో 2 కిలోలు(2000 గ్రాములు) కలిపి పత్తి చేల ఆకులు బాగా తడిచే విధంగా పిచికారీ చేయాలి.

- నాగరాజు, ఏవో, చౌటుప్పల్

అమరుల త్యాగం మరువలేనిది

- స్మారకస్తూపాన్ని వీహెచ్ నిర్మించడం అభినందనీయం
- ఎమ్మెల్యే సామేలు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

శాలిగౌరారం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అమరుల త్యాగం మరువలేనిదని, స్వాతంత్ర్య సంగ్రామంలో వల్లాల గ్రామంలో 10 మంది అమరుల జ్ఞాపకార్థం స్మారక స్తుపాన్ని రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావు సొంత ఖర్చులతో నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని వల్లాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1948లో రజాకార్ల చేతులో అమరులైన 10మంది విద్యార్థుల అమరుల స్మారకస్తూప ఆవిష్కరణను వల్లాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో త్వరలో పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సమక్షంలో నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి బీసీల అభ్యున్నతి కోసం కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్, బోడిగే వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ మాదగోని కవితరామలింగయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి సైదులు, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, నాయకులు చింత ధనుంజయ, తీర్పారి మల్లయ్య, మంగదుడ్ల శ్రీనివాస్, పెరుమాండ్ల నరేష్, వేముల గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలకు యువత దూ రంగా ఉండాలని ఎక్సైజ్ శాఖ జిలా సూపరింటెండెంట్ విష్ణుమూర్తి సూచించారు. చౌటుప్పల్ మునిసిపాలిటీలోని దివీస్ పరిశ్రమలో మంగళవారం మాదక ద్రవ్యాలు-మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. సదస్సులో విష్ణుమూర్తి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వినియోగించడం వల్ల కుటుంబాలు నాశనం అవుతాయన్నారు. కార్యక్రమంలో దివీస్ జీఎం పి.సుధాకర్, అబ్కారీ సీఐ బాలాజీ నాయక్, ఎస్ఐ శంకర్, దివీస్ లైజాన్ ఆఫీసర్ బీకేకే చౌదరి, పరిశ్రమ ప్రతినిధులు కే. శివప్రసాద్, బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

శాలిగౌరారం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం గ్రామ పంచాయితీ పరిధిలోని పావురాలగూడెంలోని తండ పరమేష్ కు జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్ళు దెబ్బతిని ఆస్పత్రి పాలయ్యాడు. చికిత్స తరువాత ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ లోకమాన్య యూత్ ఆధ్వర్యంలో రూ.16వేలను కమిటీ సభ్యులు బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో కల్లూరి పరమేష్, రాపాక రాజు, బొల్లికొండ గణేష్, సింగరి శ్రీనివాస్, కుంభం సందీప్, సతీష్ పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతల స్వీకరణ



మునుగోడు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మునుగోడు ఎంపీడీవోగా బీ. యుగేందర్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ జీహెచ్ఎంలో పనిచేసిన యుగేందర్‌రెడ్డి బదిలీపై మునుగోడుకు వచ్చారు. ఎంపీవో మహ్మద్ అథర్‌పర్వేజ్, జూనియర్ అసిస్టెంట్ రంజిత్‌కుమార్, ఉపాధి హామీ పథకం ఏపీవో ఇండ్ల నాగరాజు తదితరులు ఎంపీడీవోను సన్మానించారు.

ఊరికి వెళ్లేదారేదీ?

● రోడ్డుకు టెండర్లు ఖరారైనా మొదలు కాని పనులు ● ఏళ్లుగా ఎదురు చూస్తున్న కాశివారిగూడెం గ్రామస్థులు



వర్షపు నీటితో గుంతలుగా మారిన కాశివారిగూడేనికి వెళ్లే రోడ్డు

తిప్పర్తి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో రోడ్ల అధ్వానంగా మారాయి. ద్విచక్ర వాహనంపై వెళ్లాలన్నా, కాలినడకన వెళ్లాలన్నా కష్టతరరంగా మారింది. వర్షం వస్తే వీధుల్లో బురద ఉండడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు జారి పడి గాయాలైన సందర్భాలు ఉన్నాయి. మండలంలోని కాశివారిగూడెం, కంకణాలపల్లి, ఆరెగూడెం గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఆ రోడ్ల నిర్మాణాల కోసం సంవత్సరాలుగా ప్రయాణికులకు ఎదురు చూస్తున్నారు. ప్రధాన మంత్రి మంత్రి గ్రామ్ సడక్ యోజన పథకంలో భాగంగా సుమారు మూడు సంవత్సరాల క్రితం గంగన్నపాలెం నుంచి రాజుపేట గ్రామం మీదుగా కాశివారిగూడెం వరకు ఆరు కిలోమీటర్లు, నార్కట్‌పల్లి-అద్దంకి బైపాస్ రోడ్డు నుంచి కాశి వారిగూడెం వరకు 2.2కిలో మీటర్లు మొత్తం 8.2 కిలోమీటర్ల దూరం రూ.5.18 కోట్లతో నిర్మించాలని టెండర్లు ఖరారు చేశారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా ఉన్న రైతులు భూమి ఇవ్వబోమని కొన్ని రోజులు ఇబ్బంది పెట్టినా అధికారులు వారికి సముదాయించి ఒప్పించారు. కానీ సదరు కాంట్రాక్టర్‌మాత్రం తనకు ఇచ్చిన సమయంలో పని పూర్తి చేయకుండా ఒప్పంద సమయాన్ని పొడిగించుకొని మరో కాంట్రాక్టర్‌కు బదిలీ చేశాడు. కొత్తగా తీసుకున్న కాంట్రాక్టరు కూడా తమకు ఏమీ పట్టనట్టు ఉండడంతో ఆయా గ్రామాలకు చెందిన వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఈ రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందని పీఆర్ఏఈఈ పి. శ్రీనివాస్ తెలిపారు. సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇస్తున్నామని, స్పందించని పక్షంలో నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ తిరస్కరించి మరొకరికి ఇస్తామన్నారు.

రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నాం



కొన్ని సంవత్సరాలుగా మా గ్రామానికి రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఖాలీ రోడ్డులో నడిచిపోలేక పోతున్నాము. కనీసం ద్విచక్రవాహనం పై కూడా వెళ్లాలంటే ఎక్కడ జారిపడిపోతామేమో అనే భయంతో వెళ్తున్నాం. అధికారులు పట్టించుకొని మా గ్రామానికి రోడ్డు త్వరగా పూర్తి చేయించాలి.

● షేక్ సుభాని, కాశివారిగూడెం గ్రామస్థుడు

చదువుపై విద్యార్థులకు ఆసక్తి పెంచాలి



బోధనోపకరణాల ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి నుంచి బోధనోపకరణాలతో విద్యార్థులకు విద్యార్జనపై ఆసక్తిని పెంచాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టీచింగ్, లెర్నింగ్‌మెటీరియల్ (టీఎల్ఎం) ప్రదర్శనను ఆయన సందర్శించారు. ప్రదర్శనలో ఉంచిన బోధనాపరికరణాలను పరిశీలించి వాటి వినియోగం, విద్యాబోధనలో వాటి పాత్రలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో నెలకొన్న భిన్న పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం ఉపాధ్యాయులకు కత్తిమీద సాములా తయారైందన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ ఛైర్‌పర్సన్ గుత్తా మంజుల, కేతేపల్లి ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, కేతేపల్లి, నకిరేకల్ ఎంఈవోలు మేక నాగయ్య ఆకవరపు రాజేంద్రప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ బయ్య ముత్తయ్య, హెచ్ఎంలు పులిమామిడి పద్మ, రాధాకృష్ణమాచార్యులు, వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కె.శ్రీనివాస యాదవ్, నాయకులు గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్, మట్టి సాల్మన్, ఎన్.మంగమ్మ, బీరం జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్: ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని నకిరేకల్, కట్టంగూరు, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలకు చెందిన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో కల్పించాల్సిన మౌళిక వసతులను అడిగి తెలుసుకున్నారు.

నానో యూరియాతో ఎక్కువ ప్రయోజనం



చండూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో చంద్రిక

చండూరు రూరల్,ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): నానో యూరియా, నానో డీఏపీ వాడకాన్ని అలవర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారిని చంద్రిక సూచించారు. మంగళవారం మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని సుంకరి యాదగిరి పత్తి చేనులో నానో యూరియా, డీఏపీలను పిచికారీ చేయించి చూపించారు. ఈ నానో యూరియా, డీఏపీని వాడటం వలన భూసారాన్ని పరిక్షించవచ్చని, రైతులకు శ్రమ, పెట్టుబడి తగ్గి అధిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, పద్మజ, ఇఫ్కో సిబ్బంది శంకర్, రైతులు సుంకరి మారమ్మ, యాదగిరి, నర్సింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: నానో యూరియా వాడకంతో తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం రైతులకు సూచించారు. మండలకేంద్రంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ద్రవ రూపంలో ఉండే నానో యూరియా వాడకం వల్ల పైరు ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు రైతులకు ఖర్చు ఆదా అవుతుందన్నారు. పర్యావరణ కాలుష్యం తగ్గుదల, పంట నాణ్యత, దిగుబడి పెరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. సాంప్రదాయ యూరియా బస్తా ధర రూ.266ఉంటుండగా ఎకరాకు వినియోగించే అర లీటరు నానో యూరియాకు రూ.225మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఏవో వెంట ఏఈవో జి.బాలరాజు ఉన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



కట్టంగూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటి పర్యావరణాన్ని పర్యావేక్షించాలని ఎక్సైజ్ శాఖ అధికారులు కోరారు. మండలంలోని ఈదులూరు గ్రామంలో మంగళవారం కట్ట మహేశ్వర స్వామి దేవాలయం పెద్ద చెరువు కట్ట వద్ద ఖజ్జూర, ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ జమీందార్ ఎస్కె.జావీద్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, అచ్చాలు, మునుకుంట్ల వెంకన్న, దాసరి యాదగిరి, పోలగోని వెంకన్న, దేశాని రామకృష్ణ, నగేష్, దండెంపల్లి శ్రవణ్, రాజు, సత్తయ్య, శంకర్, వెంకటయ్య, మహేష్ ఉన్నారు.

ఫొటో శాశ్వత జ్ఞాపకం : ఎమ్మెల్యే

నకిరేకల్, ఆగస్టు 19, (ఆంధ్రజ్యోతి): ఫొటో శాశ్వత జ్ఞాపకమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రపంచ ఫొటోగ్రాఫీ దినం సందర్భంగా పన్నాలగూడెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ మనోహర్, లింగయ్య, సునిల్, వేణుకుమార్, చందు, శ్రీను, పవన్ పాల్గొన్నారు. కాగా ప్రపంచ ఫొటోగ్రాపర్స్ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

చిట్యాల: ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ళ బయ్యన్న, ఏళ్ళ మాధవి, ముప్పా సుఖేందర్‌రెడ్డి, ఆవుల ఆనంద్, దేవనబోయిన సైదులు, కూరాకుల సుధీర్, చొప్పరి లింగస్వామి, సిలివేరు కృష్ణ, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూరు: కట్టంగూరులో ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాసులును ఫొటోగ్రాఫర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రావర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొబ్బిలి రాజా, రవి, కోశాధికారి కుమార్, వెంకటాచారి, వెల్మకంటి వెంకన్న, అయితరాజు కొండయ్య, కోటేష్, శ్యామల తుకారాం, శ్రీను, సాయికుమార్, శివ, మహేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



కేతేపల్లిలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ టీఎస్ నాయకులు

కేతేపల్లి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దు చేయాలని పీఆర్టీయూ టీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సెప్టెంబరు 1న సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ప్రయోజనాలను దెబ్బతీసే సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఎ.రాజేంద్ర ప్రసాద్, సంఘం రాష్ట్ర నాయకులు జి.కుశలవరెడ్డి, సీహెచ్.వేణుగోపాలరావు, నాయకులు జెల్లా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: సీపీఎస్‌ను సంపూర్ణంగా అంతం చేసే ఓపీఎస్‌ను తీసుకొచ్చే బాధ్యత పీఆర్‌టీయూ సంఘంపై ఉందని ప్రధాన కార్యదర్శి మాస బాలరాజ్ అన్నారు. మంగళవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో నిర్వహించే మహా ధర్నా సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, విటల్, మంజుల, భాగ్యలక్ష్మి, అంజయ్య, కళా శ్రీనివాస్ ఉన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మర్రిగూడలో జ్వరం సర్వేలో వైద్య సిబ్బంది

మర్రిగూడ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారిని డాక్టర్ శాలిని సూచించారు. మంగళవారం మండలంలోని వట్టిపల్లి, భీమనపల్లి, బట్లపల్లి, రాంరెడ్డిపల్లి, రాజ్‌పేట్‌తండా, ఇందుర్తి మేటి చందాపురం, సరంపేట గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించారు. అన్నారు. ప్రస్తుతం మండలంలో జ్వరం సర్వే ఇంటింటికి తిరుగుతూ అనారోగ్యాలకు గురైన వారి వివరాలను తెలుసుకొని రికార్డుల్లో నమోదు చేస్తున్నామన్నారు. సర్వేలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలు వెల్లడి కాలేదని తెలిపారు. జ్వరంతో అస్వస్థత గురైన వారికి రక్త నమూనాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



మర్రిగూడలో ధర్నా నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు

మర్రిగూడ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్ల యూనియన్, సీఐటీయు ఆధ్వర్యంలో మంగళవారం మర్రిగూడ 30 పడకల సామాజిక ఆరోగ్య ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎరుపుల యాదయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్‌లను ప్రభుత్వం పెట్టి చాకిరీ చేయించుకుంటుందని, నెలనెల వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో చేతివృత్తుల మండల అధ్యక్షులు సలవోజు రామలింగాచారి, భాగ్యమ్మ, పద్మ, ఆండాలు, జయమ్మ, విజయలక్ష్మి, అలివేలు, యాదమ్మ, రాములమ్మ, మంజుల, దుర్గమ్మ, శోభ తదితరులు ఉన్నారు.

కట్టంగూరు: కట్టంగూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు మంగళవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు మాట్లాడుతూ కనీస వేతనం రూ.18వేలు, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు తవిటి వెంకటమ్మ, చెరుకు జానకి, చెవుగోని ధనలక్ష్మి, భూపతి రేణుక, అంతటి పద్మావతి, ఉట్కూరి పార్వతమ్మ, భారతి, సైదమ్మ, అనిత, పుష్పాంజలి, రేణుక, సునిత, సంధ్య, శోభ తదితరులు ఉన్నారు.

కంటి శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి పరీక్షలు

మర్రిగూడ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి నేత్ర వైద్య నిపుణులతో కంటి శుక్లాలను పరిశీలించారు. గత నెల జూలై 13వ తారీఖున ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండలంలో కేంద్రంలో 200 మందికి కంటి ఆపరేషన్ చేయడానికి ఎంపిక చేశారు. అందులో 170 మందికి ఆపరేషన్లు నిర్వహించారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి మంగళవారం మండల కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, రామదాసు శ్రీనివాస్, వెంకటంపేట బాలయ్య, అజిత్ రెడ్డి, సంపత్, కొడాలి అల్వాల్ రెడ్డి, రవికుమార్, శ్రీశైలం బంగారం, వైద్య సిబ్బంది ఉన్నారు.

పీహెచ్‌సీ తరలించే యోచనకు బ్రేక్

మర్రిగూడ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని పీహెచ్‌సీ శివన్నగూడ గ్రామానికి తరలించే యోచన జిల్లా ఉన్నత వైద్యాధికారులు రద్దు చేసినట్లు తెలుస్తోంది. మండల కేంద్రంలో ప్రభుత్వ 30 పడకల సామాజిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెస్‌సీ) అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండు ఒకే చోట ఉన్నాయి. అధికారులు 30 పడకల సామాజిక కమ్యూనిటీ ఆరోగ్య ఆస్పత్రిని ఏర్పాటు చేయడంలో ప్రస్తుతం ఆస్పత్రిలోనే రోగులకు వైద్య సేవలు అందుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య ఆస్పత్రిలో వైద్య సేవలు నిలిపివేయడం వల్ల ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శివన్నగూడ గ్రామానికి తరలించి ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ ఆస్పత్రిని శివన్నగూడెంకు తరలించే విధంగా ఉన్నత అధికారులు నిర్ణయాన్ని తీసుకున్నారు. వెంటనే ఆ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఓ భవనం అద్దెకు తీసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులకు జిల్లా వైద్యా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. భవనాన్ని అద్దెకు తీసుకునే విధంగా ఏర్పాటుచేసి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. జిల్లా అధికారులు శివన్న గూడలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటును రద్దు చేస్తున్నట్లు మర్రిగూడ వైద్యాధికారులకు తెలియజేసినట్లు తెలిసింది.



నల్లగొండ 'ఆంధ్రజ్యోతి' ఫొటోగ్రాఫర్ ముచ్చర్ల విజయ్‌కుమార్‌కు రాష్ట్రస్థాయిలో మూడు విభాగాల్లో కన్సోలేషన్ అవార్డులు వరించాయి. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మూడు అవార్డులు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మునుగోడు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పథకం కింద మంజూరు చేసే చెక్కులను బాధిత లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోటి నారాయణ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండల పరిధిలోని పలువురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు.

మునుగోడు రూరల్: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పర్తి గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో చీమల రాజుయాదవ్, ఆవుల శ్రీనివాస్‌యాదవ్, లింగయ్య ఉన్నారు.

ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ

కనగల్, ఆగస్టు 19: (ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకాఎల్లమ్మ ఆలయానికి శ్రావణమాసం చివరి మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ప్రదిక్షణలు జరిపి అమ్మవారిని దర్శించుకున్నారు. చీరసారె ఒడిబియ్యం బోననైవేద్యాలు సమర్పించారు. శివుడి విగ్రహం వద్ద ప్రమిదలు వెలిగించారు. పుట్టలో పాలు పోసి నాగపడిగలకు పసుపు కుంకుమలు చల్లి మొక్కుకున్నారు. కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టారు. ఆలయ కమిటీ ఛైర్మన్‌చీదేటి వెంకట్‌రెడ్డి, ఈవో అంబటి నాగిరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఆర్థిక సాయం అందజేత

కనగల్, ఆగస్టు 2: (ఆంధ్రజ్యోతి) ఇటీవల లోన్‌యాప్ మోసానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఎర్రబెల్లి ప్రవీణ్‌రెడ్డి కుటుంబానికి నల్లగొండ ప్రభుత్వ దివ్యాంగ హాస్టల్ విద్యార్థులు, అతడి స్నేహితులు రూ.60 వేల ఆర్థిక సాయం అందజేసారు. సోమవారం రాంచంద్రాపురం గ్రామంలో ప్రవీణ్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ నిర్మించాలి : సీపీఎం



బురదమయంగా ఉన్న దారిని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మునుగోడు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మునుగోడు మేజర్ గ్రామపంచాయతీకి బైపాస్ రహదారి నిర్మాణం చేపట్టి రాకపోకల మెరుగు పరచాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఇంటింటికీ సీపీఎం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని వివిధ వార్డుల్లో సీపీఎం బృందం పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, మురుగు కాల్వలు లేవన్నారు. రజకులకాలనీతో పాటు చండూరు రోడ్‌లోని చిక్కుల నర్సింహా ఇంటి నుంచి లక్ష్మీదేవిగూడెం వరకు ఉన్న కాలనీలలో సీసీ రోడ్లు, మురుగు కాల్వలను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. రెండో వార్డులో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, యాసరాణి శ్రీను, పాలకూరి రాజు, సాయమ్మ, సైదులు, రేవెల్లి సత్యనారాయణ, అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా ద్వాదశ పుష్కర బ్రహ్మోత్సవాలు



ద్వాదశ పుష్కరాల్లో పాల్గొన్న భక్తులు

నల్లగొండ టౌన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులోనీ చంద్రగిరి విలాస్‌కాలనీలో ఉన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా ద్వాదశ పుష్కర బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, చక్రి, ఉదయం సుప్రభాత సేవ, నిత్యారాధన సేవ, కాలం శాంతి పటం, వేద విన్నపం, నిత్య హోమం, మహా పూర్ణాహుతి, చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం, దేవతోద్వాసన, పుష్పయాగం, మహాకుంభ ప్రోక్షణ అనంతరం కదంబ ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వేముల సాయికుమార్, సభ్యులు రావుల శ్రీనివాస్, జిల్లపల్లి వెంకటేశ్వర్లు, జిల్లపల్లి శ్రీనివాస్, విజయ్‌కుమార్, మేడి లింగస్వామి, శ్రీదేవి, ప్రమీల, శిరీష, కల్పన, ధనలక్ష్మి, మంజుల, యాదమ్మ, పవిత్ర, రమ పాల్గొన్నారు.

కరుస్తున్నాయ్.. కాపాడరూ!

(5వ పేజీ తరువాయి)

సిబ్బందితో అప్పుడప్పుడు వీధి కుక్కలను పట్టుకొని వాటి సంతతి పెరగకుండా శస్త్రచికిత్స చేయిస్తున్నా, వాటిని తిరిగి అదే ప్రాంతంలో విడిచిపెడుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో అవి మళ్లీ విజృంభిస్తున్నాయి.

రేబిస్ వస్తే ప్రాణాలు పోయినట్టే

వీధి కుక్కలతో పాటు, పిచ్చి కుక్కల కాటుకు రేబిస్ వస్తే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కుక్కల దాడిలో గాయాలపాలైన వారు సకాలంలో ఇంజక్షన్లు తీసుకుంటే ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉంది. ఒకవేళ నిర్లక్ష్యం చేస్తే రేబిస్‌తో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీధి కుక్కల బెడదనుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

దాడులు చేస్తున్నాయి



అంగడిపేట గ్రామంలో ఎటుచూసినా కుక్కలబెడద ఉంది. ఏదైనా పని నిమిత్తం బయటికి వెళ్లాలంటే కుక్కలు వెంబడించి దాడులు చేస్తున్నాయి. చాలా మంది కుక్కల దాడిలో గాయపడుతున్నారు. అధికారులు కుక్కలను వేరే చోటుకు తరలించాలి.

● బాషిపాక అనిల్, అంగడిపేట

చర్యలు తీసుకుంటాం



ఇటీవల కుక్కల గుంపులు పెరిగినట్లు స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చారు. గతంలో కుక్కలను పట్టి దూరప్రాంతాలకు తరలించాం. ఉన్నతాధికారులతో చర్చించి మళ్లీ తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. కుక్కలతో సిబ్బంది సైతం భయపడుతున్నారు.

● చంద్రమౌళి, పీఏపల్లి ఎంపీడీవో

ఇకపై సన్న బియ్యం సంచుల్లో..

(5వ పేజీ తరువాయి)




జారీ చేసిన రేషన్ కార్డుదారులకు సెప్టెంబరు మాసం నుంచి సన్న బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. జూన్ నెలలో సరఫరా జరిగిన వివరాల ప్రకారం జిల్లాలో 991 రేషన్ దుకాణాలు ఉండగా, జిల్లా వ్యాప్తంగా 4,66,552 కార్డులున్నాయి. నూతనంగా జారీ చేసిన రేషన్ కార్డులు 65,276 ఉండగా, ఆయా కార్డుల్లో సభ్యుల సంఖ్య 82,364గా ఉంది. నూతన లబ్ధిదారులకు సెప్టెంబరు మాసం నుంచి సన్నబియ్యం పంపిణీ చేసేందుకు అదనపు బియ్యాన్ని కేటాయించారు. గతంలో ప్రతీ నెల సుమారుగా 89.15లక్షల క్వింటాళ్ల బియ్యం సరఫరా జరగ్గా, పెరిగిన లబ్ధిదారులకు అందించే అదనపు బియ్యంతో కలిపి 94.04లక్షల క్వింటాళ్ల కేటాయింపు జరగనుందని పౌరసరఫరాలశాఖ అధికారులు తెలిపారు.

మూగ వృద్ధులకు ఇంటి వద్దే సదరం స్లాట్ బుకింగ్



శాలిగౌరారం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశానుసారం శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన ఇద్దరు మూగ వృద్ధ సోదరీ, సోదరుడు జిల్లోజు పూలమ్మ, రాములు సదరం సర్టిఫికెట్ కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్లాట్ బుక్ చేశారు. జిల్లా ఆడియోలజిస్ట్ డాక్టర్ అనిల్, హెల్త్‌ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రఫీ గ్రామానికి వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయంలో వారిని పరిశీలించి సదరం స్లాట్ బుక్ చేశారు. త్వరలో వీరికి సదరం సర్టిఫికెట్ రావడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరవుతుందని ఎంపీడీవో గార్లపాటి జ్యోతి లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, నాయకులు సుల్తాన్ యల్లయ్య, గైగుళ్ల సంతోష్‌కుమార్, మీ సేవ నిర్వాహకులు బి. సైదులు జిల్లోజు సత్తయ్య పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 29.5
కనిష్ఠం 21.0
***
ANDHRAJYOTHY



ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.0450)	584.60 (296.2810)	4,10,186	4,09,872
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643 (3.94)	13,294	15,643
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	166.4678 (33.5360)	3,97,807	4,13,395

చికెన్ ధరలు | లైవ్ : రూ.120 | డ్రెస్ : రూ.190 | స్కిన్‌లెస్ : రూ.220



కరుస్తున్నాయ్ కాపాడరూ!

పెద్దఅడిశర్లపల్లి మండలంలో కుక్కలు నిత్యం స్వైరవిహారం చేస్తున్నాయి. మండలంలో ఈ ఏడాది జనవరి నుంచి జూలై నెల వరకు మొత్తం ఏడు నెలల కాలంలో 225మంది కుక్కకాటుకు గురయ్యారు. జనవరి నెలలో 36మంది, ఫిబ్రవరిలో 17, మార్చిలో 27, ఏప్రిల్‌లో 56, మేలో 37, జూన్‌లో 31, జూలైలో 21మంది కుక్కకాటుకు గురయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.

నల్లగొండ, పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సైతం వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి. ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయో తెలియని పరిస్థితి ఉంది. ఇటీవల నల్లగొండ పట్టణంలోని 13వ వార్డులో గిరకబావిగూడెంలో శ్రీదేవి అనే మహిళపై కుక్కలు దాడిచేసి ఆమె పేగులు బయటికి వచ్చేలా గాయపరిచాయి. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా ఓ చిన్నారి,యువకుడ్ని కుక్కలు గాయపరిచాయి. ఇక పీఏపల్లి మండలంలో ఏడు నెలల కాలంలో 225మంది కుక్కకాటుకు గురయ్యారు.

వీధుల్లో సంచరిస్తూ..

పల్లెలు, పట్టణం తేడా లేకుండా జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామం, వీధి చూసినా శునకాలు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఏదైనా పని నిమిత్తం బయటికి వెళ్లాలంటే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వాహనదారులను సైతం కుక్కలు వెంబడిస్తూ దాడులకు దిగుతున్న ఘటనలున్నా యి. 2024లో పశుగణన ప్రకారం జిల్లాలో 20వేల వరకు వీధి కుక్కలు ఉండగా, 10వేల వరకు పెంపుడు కుక్కలు ఉన్నాయి. అనధికార లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలోని 19 మునిసిపాలిటీల్లో 1,10,000వీధి కుక్కలు ఉన్నట్టు సమాచారం. మూడేళ్లుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 16వేల మంది వరకు కుక్కకాటుకు గురైనట్టు సమాచారం. ఇటీవల నల్లగొండ పట్టణంలో ఒక మహిళను, మరో యువకుడిని కుక్కలు గాయపరిచిన విషయాన్ని మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీ) సుమోటాగా కేసును స్వీకరించింది. ఈనెల 22వ తేదీలోగా పూర్తి వివరణ ఇవ్వాలని మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ కోరారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు

- మిగతా 8వ పేజీలో...

కుక్క కరిచిన వెంటనే శుభ్రంగా కడగాలి..



కుక్క కరిచిన వెంట నే కరిచిన చోట శుభ్రంగా నీటితో కడగాలి. అనంతరం సమీపంలో ని ఆసుపత్రికి తీసుకెళ్లి వ్యాక్సిన్‌తో ఎటు గాయం చుట్టూ ఇమ్యూనో గ్లాబ్యూ లిన్స్ ఇంజక్షన్ వేయించాలి. ఎట్టి పరిస్థితుల్లో గాయానికి ఎలాంటి కట్టు కట్టకూడదు. షుగర్, బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు యాంటిబయాటిక్ ఇంజెక్షన్ తీసుకోవాలి. కుక్క కరిచిన తర్వాత వ్యాక్సిన్ ఐదు డోసులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది కరచిన రోజుతో పాటు మూడో రోజు, ఏడో రోజు, 14వ రోజు, 28వ రోజు వ్యాక్సిన్ తీసుకోవాలి.

- డాక్టర్ పి.విఠల్‌రెడ్డి, ఎండీ, జనరల్ ఫిజీషియన్

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బీఆర్‌ఎస్ నాయకులు

జిల్లాలో వీధి కుక్కలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటి తరలింపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఈ నెల 18న బీఆర్‌ఎస్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో యాంటీరేబిస్ ఇంజక్షన్లు ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిల్వ ఉంచాలని కోరారు. వీధి కుక్కల దాడిలో గాయపడిన వారి ఆస్పత్రి ఖర్చులను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీధి కుక్కలతో ప్రజలు రోడ్డు పైకి రావాలంటే భయపడుతున్నారని, వీధి కుక్కలకు ప్రత్యేకంగా ప్రభుత్వమే ఒక షెడ్డు ఏర్పాటు చేసి అందులో సాకేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇకపై సన్న బియ్యం సంచుల్లో..

బ్యాగులపై సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలు

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అందించే సన్నబియ్యం సరఫరా సెప్టెంబరు మాసం నుంచి కొత్త పంథాలో సాగనుంది. వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు బియ్యాన్ని ప్రత్యేకంగా తయారుచేసిన సంచుల్లో అందించనున్నారు. పర్యావరణహితంగా గుడ్డ, కాగితంతో తయారు చేసిన చిన్న సంచుల్లో బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

- (ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ టౌన్)

పర్యావరణ పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. అందులో భాగంగా ఆహార భద్రత లబ్ధిదారులకు ప్రత్యేక సామగ్రితో తయారు చేసిన బ్యాగుల్లో బియ్యాన్ని అందించేందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్లాస్టిక్ సంచుల వినియోగం తగ్గించడంతో పాటు ఇతర అవసరాలకు వినియోగించుకునేలా తయారు చేయించిన బ్యాగులను ఆహార భద్రత లబ్ధిదారులకు అందించనున్నారు.లబ్ధిదారుల కుటుంబంలో సభ్యుడికి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేయనున్న చేయనున్నారు. దీంతో ప్రత్యేక సంచులను ఆరుకిలోల ప్యాకింగ్‌తో సిద్ధంచేసిన బియ్యాన్ని జిల్లాలోని స్టాక్ పాయింట్లకు ఇప్పటికే చేర్చినట్టు సమాచారం. అయితే కొన్ని కేంద్రాలకు బియ్యం నింపిన సంచులు సరఫరా జరగగా, మరి కొన్ని స్టాక్ పాయింట్లకు బియ్యం వేరుగా, క్లాత్ బ్యాగులు వేరుగా అందినట్లు తెలిసింది.

సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలతో

ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ బియ్యాన్ని అందించే సంచులపై సీఎం, డిప్యూటీ సీఎం, పౌరసరఫరాలశాఖ మంత్రి ఫొటోలు ముద్రించి ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలను వస్త్ర సంచులపై ఒక వైపున ముద్రించగా, మరో వైపున హస్తం పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాల వివరాలను ముద్రించారు. మాజీ ప్రధాని ఇందిర ఫొటో, కింద 'అందరికీ సన్న బియ్యం, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం' అనే కాప్షన్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అని ముద్రించారు.



వీరికి కూడా

పాత రేషన్ కార్డుదారులతో పాటు నూతనంగా...

మిగతా 8వ పేజీలో...

థర్మల్ నిర్వాసితులకు 22న ఉద్యోగ నియామక పత్రాలు

ప్రజాభవన్‌లో పంపిణీచేయనున్న డిప్యూటీ సీఎం భట్టి



రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు నింపేందుకు భూములు ఇచ్చి నిర్వాసితులైన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చే ప్రక్రియలో మరో ముందడుగు పడింది. ఈ నెల 22న హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వాసిత కుటుంబసభ్యులకు ఉద్యోగ నియామక పత్రాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అందించనున్నారు.

- (ఆంధ్రజ్యోతి,దామరచర్ల)

దశాబ్దం క్రితం మండలంలోని వీర్లపాలెం గ్రామ శివారులో ప్రభుత్వం యాదాద్రి థర్మల్ విద్యుత్ పరిశ్రమ పేరుతో 4వేల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌కు శ్రీకారం చుట్టింది. పరిశ్రమ కోసం 4,676 ఎకరాల భూములను రైతుల నుంచి సేకరించింది. భూములు కోల్పోయిన రైతులకు పరిహారంతోపాటు పరిశ్రమలో ఉద్యోగం కల్పిస్తామని నాడు హామీ ఇచ్చింది. ఇక్కడ 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో మొత్తం ఐదు యూనిట్లు ఏర్పాటుచేస్తుండగా, వాటిలో గతఏడాది చివరిలో సీఎం రెండో యూనిట్‌ను,ఈనెల 1న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఒకటో యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. మరో మూడు యూనిట్ల పనులు తుది దశకు చేరాయి.

రెండు గ్రామాలకు ఉద్యోగాలు...

పరిశ్రమ ఏర్పాటుతో మండలంలోని మోదుగులకుంట, కపూరతండా గ్రామాలు పూర్తిగా ఖాళీ అయ్యాయి. ఇళ్లతోపాటు భూములు కోల్పోయిన తండావాసులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద నివాస గృహాలు నిర్మించి కేటాయించారు. కాగా, రెండు నెలల క్రితం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం 112 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించగా వారు విధుల్లో చేరారు. ఈ తండాలకే చెందిన మరో 21 మందికి వివిధ కారణాలతో నియామకం పెండింగ్‌లో ఉంది. మిగతా గ్రామాల నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చింది. మొత్తం 365 మంది సర్టిఫికెట్లను గతంలో వెరిఫికేషన్ చేశారు. ఈ నెల 15 తరువాత ఉద్యోగ నియామకపత్రాలు అందిస్తామని యూనిట్-1 ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు హామీ ఇచ్చారు. అందులో భాగంగా వారికి ఈనెల 22న హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం, జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ సమక్షంలో ఉద్యోగ నియామక పత్రాలు అందించనున్నట్టు సమాచారం.

వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏఆర్.నగర్‌లో ఆమె పర్యటించారు. గత ఏడాది ఇక్కడే అధికంగా డెంగీ కేసులు నమోదవడంతో కలెక్టర్ ఏఆర్.నగర్‌లో పర్యటించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు ఎలాంటి డెంగీ కేసులు నమోదు కాలేదు. కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో మురుగు కాల్వలు, ఇళ్లను పరిశీలించారు. కాలనీలో ఓపెన్ డ్రైనేజీ విధానం ఉండటంతో వాటిని మూసివేయాలని మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం వార్డులో జ్వర సర్వే నిర్వహిస్తున్న వైద్య సిబ్బందితో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ లైన్‌వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. లైన్‌వాడలో జనాభా ఎక్కువగా ఉన్నందున మరో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవో వై.అశోక్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్‌అహ్మద్, లైన్‌వాడ డాక్టర్ ఇంతియాజ్, ఉన్నారు.



ఏఆర్‌నగర్‌లో డ్రైనేజీని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

అవసరం ఉంటేనే యూరియా ఇవ్వాలి

అవసరమున్న ప్రాంతాలకే యూరియాను ఇవ్వాలని, అనవసరమైన చోట డంప్ చేయవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణం, గోదామును ఆమె తనిఖీ చేశారు. యూరియా, ఇతర ఎరువుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ అధికారులు రైతుల అవసరం మేరకే యూరియా ఇవ్వాలని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు, తహసీల్దార్ కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తరువాతే కేటాయించాలన్నారు. యూరియాను ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ కలెక్టరేట్): గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అంతా సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందే విగ్రహాల కొలతలు సహా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడేలా చూడాలన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్ర పవర్ మాట్లాడుతూ, ప్రతీ విగ్రహాన్ని పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండపాల వద్ద రాత్రి సమయంలో ఒకరు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు హఫీజ్‌ఖాన్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఏసీపీ మౌనిక, ఆర్డీవోలు అశోక్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎవ్వరినీ కించపరచలేదు : కలెక్టర్

'ప్రజావాణి' కార్యక్రమానికి వచ్చిన ఎవ్వరినీ తాను కించపరచలేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రజావాణి'కి వచ్చిన వారిని ఎన్నడూ అవమానించలేదని, అందరితో మర్యాద పూర్వకంగానే మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తున్నట్టు కలెక్టర్ స్పష్టం చేశారు.

పెండింగ్ కేసులను క్లియర్ చేయాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులను క్లియర్ చేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ సమీక్షలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో నాణ్యమైన విచారణ చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జ్‌షీట్ వరకు ప్రతీ విషయాన్ని పరిశోధన చేయాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని, నేర విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలన్నారు. సైబర్‌క్రైం, డయల్ 100 వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్లుగా గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వినాయక చవితి, మిలాదున్ నబీ పండుగల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీస్ సిబ్బందికి సేవా పతకాలను అందజేశారు. సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు శివరాంరెడ్డి, రాజశేఖర్‌రాజు, రవికుమార్, డీఎస్పీ లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో ప్రజా సమస్యలన్నీ పరిష్కారం

ఎమ్మెల్యే బాలునాయక్



కొండభీమనపల్లిలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనలో ప్రజల సమస్యలన్నీ పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ మండలం కొండభీమనపల్లిలో జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమాన్ని చేపట్టి మాట్లాడారు. కొండభీమనపల్లి గ్రామపంచాయతీలో అన్ని వార్డులను అధికారులు, ప్రజలతో కలిసి సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణ త్వరగా చేపడితే త్వరగా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కొండభీమనపల్లిలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీరోడ్ల పనులకు శంకుస్థాపనచేసి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అందుబాటులో ఉండి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు. కొండభీమనపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండ ఎంఈవో కార్యాలయంలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో దేవరకొండ మండల విద్యాధికారి మాతృనాయక్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పంతులాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓట్లను, సంపదను దోచుకుంటున్న పాలకులు

»యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి » సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అధికారం కోసం ఓట్లను, కార్పొరేట్లకు అప్పగించేందుకు దేశ సంపదను పాలకులు దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఈసీని మచ్చిక చేసుకుని, అధికారం అడ్డుపెట్టుకుని బీహార్‌లో బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతోందన్నారు. 65లక్షల ఓటర్లను తొలగించడాన్ని సీఈసీ సమర్థించుకోవాలని చూడటం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ పూర్తిస్థాయిలో ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమ చైతన్యం కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, రాష్ట్రంపై కేంద్రం వివక్షను విడనాడాలన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచి ఇబ్బందులు తొలగించాలని కోరారు. సాగర్ ప్రాజెక్టులో నీరు సమృద్ధిగా ఉన్నందున ఎడమకాల్వకు పూర్తిస్థాయిలో నీరు విడుదల చేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు డబ్బికార్ మల్లేశ్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీశ్‌చంద్ర, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, తిరుపతి రాంమూర్తి, శశిధర్‌రెడ్డి, భవాండ్లపాండు, రెమిడాల పరుశరాములు, కరీం, నాగేశ్వర్‌రావునాయక్, రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో విజయానికి కృషి చేయాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం



నియామక పత్రాలు అందజేస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో నూతన పదాధికారులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కమిటీలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 70శాతం వరకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బీజేపీ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. బీసీలకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని, ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడానికి రాహుల్‌గాంధీకి ఒక బీసీ అభ్యర్థి దొరక్కపోవడం విచాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు పోతేపాక లింగస్వామి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, మండల వెంకన్న, మైల నర్సింహ, పకీర్ మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దేవేందర్ యాదవ్, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలి

మిర్యాలగూడ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నాలా నిబంధనలకు విరుద్ధంగా చేసిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని జప్తి వీర్లగూడెం గ్రామస్థులు శ్రీనివాస్ సింగ్, ఎస్‌కే. జిందా కోరారు. ఈ మేరకు గ్రామస్థులతో కలిసి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, సబ్ రిజిస్ట్రార్‌లకు వినతిపత్రం అందజేశారు. హైకోర్టులో కేసు నడుస్తున్న విషయమై సబ్ రిజిస్ట్రార్‌కు తెలియజేసి రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్. బాబుసింగ్, తులసీరాం సింగ్, రమేష్ ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని షీ టీమ్ ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ అన్నారు. షీటీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అభ్యాస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ, సెలవు రోజుల్లో క్రీడాసాధన చేయాలన్నారు. సిగరెట్, మత్తు పదార్థాలు అలవాటు చేసుకోవద్దన్నారు.

నానో యూరియాతో భూసార సమతుల్యత

● ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నానో యూరియా లిక్విడ్ వినియోగంతో మొక్క పెరుగుదలతోపాటు భూసార సమతుల్యత లభిస్తుందని ఇన్‌చార్జి ఏడీఏ ధీరావత్ సైదానాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా నిల్వలను పరిశీలించి నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, పత్తి పైర్లు నత్రజని శాతాన్ని సులభంగా తీసుకొని ఏపుగా పెరుగుతాయన్నారు. మొక్క ఆరోగ్యంగా పెరిగి అగ్గితెగులు లాంటి చీడపీడను తట్టుకోవడమేగాక పిలకల శాతం సాధారణ యూరియా వాడకంతో కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. ఆయనవెంట ఏఈవోలు గోపి, షఫీ, రమేష్, అఫ్రిన్, బిందు, డీలర్ హరిబాబు ఉన్నారు.

చింతపల్లి: అధిక దిగుబడులు సాధించాలంటే నానో యూరియాను వినియోగించాలని ఏవో శ్రావణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియాతో అధిక లాభాలు ఉన్నాయన్నారు.

రైతుల సమస్యలు తీరలే

● ధర్నాలో బీఆర్ఎస్ నేతలు

గుడిపల్లి(పెద్దఅడిశర్లపల్లి), ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): భూ భారతి పేరు మార్పే తప్ప రైతుల సమస్యలు తీరలేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యోల్లూరి వల్లపురెడ్డి అన్నారు. మంగళవారం గుడిపల్లి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి బీఆర్ఎస్ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించారని, వాటిని పరిష్కరించలేక పక్కన పడేశారన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి భూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మునగాల అంజిరెడ్డి, ఆర్వపల్లి నర్సింహ, ఎర్ర యాదగిరి, మహేందర్, సుధాకర్ గౌడ్, వెంకటేశ్వర్లు, మారుపాక భిక్షం తదితరులు పాల్గొన్నారు.

దొంగే.. దొంగ, దొంగ అన్నట్లుంది

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య

గుడిపల్లి(పెద్దఅడిశర్లపల్లి), ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): దొంగే.. దొంగ, దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దొరల పాలనలో రెవెన్యూ చట్టాలను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ధరణి పోర్టల్‌ను తెచ్చారని ఆరోపించారు. ధరణితో నిజమైన రైతులకు అన్యాయం జరిగిందన్నారు. ఎంతో మంది తమ భూములు పట్టాకాకపోవడంతో ఇబ్బందులు పడి కోర్టుల చుట్టూ తిరిగారన్నారు. ధరణివల్లే రైతులకు కష్టాలు తెచ్చిపెట్టి దొంగే.. దొంగ, దొంగ అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేయడం సిగ్గు చేటు అన్నారు. ధరణి కష్టాలు తీర్చేందుకే భూ భారతి అమలు చేస్తున్నామన్నారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వడ్లపల్లి చంద్రారెడ్డి, రుక్మారెడ్డి, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నేతలు

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిపో మేనేజర్ రామ్మోహన్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ ప్రెసిడెంట్ అన్నిమళ్ల నరసింహ, రీజియన్ కార్యదర్శి కడియం రమేష్ మాట్లాడుతూ సంస్థలోని పలు విభాగాల్లో పని చేస్తున్న ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని డీఎంను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ద్రైద బాల, డి.భాగ్యరాజు, ఆర్.జే మెర్సీ, బాలునాయక్, తివారీ, కేపీసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపుతున్న కాంగ్రెస్

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పేదల కడుపు నింపుతోందని పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ పథకంలో భాగంగా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తున్న కాంగ్రెస్ సెప్టెంబరునుంచి నూతన కార్డుదారులకు సన్న బియ్యం అందించే చర్యలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాల అమలుకు నాంది పలికిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా మారాయన్నారు. సమావేశంలో నాయకులు కుప్పాల సుబ్బారావు, పసుపులేటి శివ, రేనిగుంట్ల వీరన్న, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల పండుగ



చింతపల్లి మండలం పోలేపల్లిలో బోనాలతో మహిళలు

నిడమనూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. తొలుత బొడ్రాయి, ముత్యాలమ్మ, ఈదమ్మ ఆలయాల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలుచేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు చేసి అమ్మవారికి చీర, సారె సమర్పించుకున్నారు. ముత్యాలమ్మ గుడి వద్ద కోళ్లు, మేకలు బలి ఇచ్చారు. బుధవారం ఊరు శివారు ప్రాంతాలకు వన భోజనాలకు కుటుంబ సభ్యులతో వెళ్లనున్నారు. శ్రావణమాసం ముగుస్తుండటంతో బోనాల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. బోనాల పండుగ కావడంతో గ్రామంలో సందడి కనిపించింది. కార్యక్రమంలో మేరెడ్డి పుష్పలత, వెంకట్‌రాహుల్, విరిగినేని అంజయ్య, బొల్లం బాలయ్య, ఉన్నం చినవీరయ్య, శేషరాజు భిక్షం, మెరుగు మధు, విశ్వనాధుల రమష్, మాచర్ల దాసు, నల్లబోతు వెంకటేశ్వర్లు, పిల్లి రాజు, ఎం.వెంకటయ్య, కోమటి వెంకన్న, వింజమూరి ప్రభాకర్, కుంచం సతీష్, వెంపటి పుల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని పోలేపల్లిరాంనగర్‌లో కంఠమహేశ్వర స్వామికి బోనాలను సమర్పించారు. మహిళలు, యువతలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి స్వామివారి సమర్పించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నిఘా నీడలో..

నిఘానేత్రాల పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. నేరాల నియంత్రణతోపాటు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పుటేజీలు కీలకపాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో పట్టణ ప్రధాన రహదారులతోపాటు నార్కట్-అద్దంకి, కోదాడ-జడ్చర్ల ప్రధాన రహదారులపై ఉన్న ప్రధాన కూడళ్లను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో పాటు పట్టణ శివారు కాలనీలైన చింతపల్లి, ఈదులగూడ, రవీంద్రనగర్, నందిపాడు, రైల్వేస్టేషన్ మార్గాల్లో వాహనాల రాకపోకలను గుర్తించేందుకు అత్యధునిక టెక్నాలజీతో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ అర్బన్)



మిర్యాలగూడ

సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడలోని ప్రధాన కూడళ్లలో సైతం నిఘా పెంచి వాహనాల రాకపోకలను గుర్తించేందుకు వీలుగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు మిర్యాలగూడ పట్టణంలో ఇప్పటికే 43 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా నేరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నిఘా మరింత పటిష్ఠ పరిచేందుకు చర్యలుచేపట్టారు. వాహనాల రద్దీ అధికంగా ఉన్న కూడళ్లు, బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి నిఘా నేత్రాలను ఏర్పాటుచేశారు. కొత్తగా మరో 38 సీసీ కెమెరాలను పోలీస్‌శాఖ ఏర్పాటు చేసింది. దీంతో నిఘా నేత్రాల సంఖ్య 81కి చేరింది. పట్టణీకరణ విస్తరిస్తున్న స్థాయిలో క్షేత్రస్థాయి నిఘా కొరవడిన నేపథ్యంలో పోలీస్‌శాఖ సీసీ కెమెరాల ఏర్పాటు అనివార్యమైంది. దీంతో ఏ మార్గం నుంచైనా ప్రయాణించే వ్యక్తులు ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో బంధించే విధంగా ఏరియా వారీగా నిఘా బలోపేతం చేశారు. తాజాగా నమోదైన కొన్ని కేసుల్లో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పుటేజీలు కీలక పాత్ర పోషించాయి. దీంతో నిఘా నేత్రాలను మరింతగా విస్తరింపజేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

కేసుల ఛేదనలో కీలకపాత్ర

వాణిజ్య వ్యాపారరంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణానికి నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అదేవిధంగా రైల్వేమార్గం ద్వారా వచ్చిపోయే వ్యక్తుల కదలికను పసిగట్టేందుకు సీసీ కెమెరాలపై ఆధారపడక తప్పడం లేదు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో వాహనాలను గుర్తించడంలో వీటిపాత్ర కీలకమైంది. గత ఏడాది నందిపాడు చౌరస్తా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాలకు చెందిన ఆరుగురు మృత్యువాతపడ్డారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్‌ను గుర్తించడంలో సీసీ కెమెరాల పుటేజీలు ఉపకరించాయి. కెమెరాలు చిత్రీకరించిన ఫొటోల ఆధారంగా పోలీసులు కేసును ఛేదించి ప్రమాదానికి కారణమైన కంటైనర్‌లారీ పారిపోతుండగా అద్దంకి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లోనూ పాత నేరస్తుల కదలికలు, అపరిచితుల ప్రవేశం, శివారు కాలనీలోకి వచ్చిపోయే వ్యక్తులను గుర్తించడం, పాత నేరస్తుల కదలిక తదితర నేరపూరిత అంశాల్లో సీసీ కెమెరాల పుటేజీలు ప్రధాన పాత్రపోషిస్తున్నాయి. ఈనేపథ్యంలో పట్టణంలో నిఘాను మరింతగా బలోపేతం చేసేందుకు సీసీ కెమెరాల సంఖ్య పెంచారు.

ప్రతీ అణువు నిఘా నీడలోకి

మిర్యాలగూడ పట్టణం నుంచి కోదాడ-జడ్చర్ల, అద్దంకి-నార్కట్‌పల్లి రహదారులు వెళ్తుండగా, వ్యాపార లావాదేవీలకు కీలకమైన సాగర్‌రోడ్డు, పెద్ద బజారు, రాజీవ్‌చౌక్, రెడ్డికాలనీలతోపాటు రెండు ప్రధాన రహదారులపై ఉన్న నందిపాడు, చింతపల్లి, చిల్లాపురం, ఈదులగూడ, హనుమాన్‌పేట, హౌసింగ్‌బోర్డు, వై జంక్షన్, రైల్వేస్టేషన్‌రోడ్డు ప్రధాన కూడళ్లపై తాజాగా సీసీ కెమెరాలను బిగించారు. నాలుగు దిక్కులను కవర్‌చేసే విధంగా అత్యాధునిక టెక్నాలజీతో కూడిన కెమెరాలను ఏర్పాటు చేసి వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లతోపాటు రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ప్రతీ అణువు నిఘా నీడలోకి వచ్చినట్లైంది. కాగా నూతనంగా ఏర్పాటు చేసిన 38 సీసీ కెమెరాలను డీఎస్పీ రాజశేఖర్‌రాజు ఈ నెల 18వ తేదీన టూటౌన్ సీఐ సోమనర్సయ్యతోకలిసి పరిశీలించి పనితీరును కమాండ్ కంట్రోల్‌రూంలో వీక్షించి పలు సలహాలు, సూచనలు చేశారు.

నిఘా మరింత బలోపేతం



పట్టణంలో నిఘాను మరింత బలోపేతం చేశాం. ఇప్పటికే 43 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా, అదనంగా మరో 38 కెమెరాలను బిగించి ప్రతీ కూడలిపై నిఘా పెంచాం. నేరాలను అదుపు చేయడంతోపాటు, ప్రమాదాలకు కారణమైన వాహనాలను గుర్తించేందుకు ఇవి పోలీసులకు సహకరిస్తాయి. పట్టణ ప్రజలు సీసీ కెమెరాల ప్రాధాన్యతను గుర్తించాలి.

రాజశేఖర్‌రాజు, డీఎస్పీ, మిర్యాలగూడ

విద్యాబోధన సులభంగా ఉండాలి



నిడమనూరులో టీఎల్ఎంను పరిశీలిస్తున్న సత్యం, కృష్ణయ్య

నిడమనూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన ఉండాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, తహసీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన టీఎల్ఎం మేళా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మెరుగైన విద్యా బోధనకు టీఎల్ఎం మేళా విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. మండలంలోని 30 పాఠశాలలకు చెందిన 50 మంది ఉపాధ్యాయులు మేళాలో పాల్గొని వివిధ సబ్జెక్టులకు సంబంధించిన బోధన అభ్యాసన ఉపకరణాలు ప్రదర్శించారు. ఉపాధ్యాయులు తయారుచేసిన బోధనా సామగ్రిని పరిశీలించి మొదటి 10 స్థానాలు గెలిచిన పాఠశాలలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో లావూరి వెంకన్న, కాంప్లెక్స్ హెచ్ఎంలు గౌతమ్, రాములు, హెడ్మాస్టర్లు వెంకట్, గోపి, శ్రీనివాస్, సంఘాల నాయకులు పాంపాటి శ్రీనివాసులు, కొమరాజు సైదులు, అంజయ్య, రమేష్, కర్నాటి శ్రీనుకుమార్ పాల్గొన్నారు.

వేములపల్లి: విద్యార్థులకు బోధనభ్యాస సామగ్రిని ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యేలా సులభమైన పద్ధతిలో విద్యాబోధన అందించాలని తహసీల్దార్ హేమలత అన్నారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మండలస్థాయి బోధనభ్యాసన సామగ్రి మేళాలో ఎంపీడీవో జితేందర్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను, బోధన సామగ్రిని ఉపయోగిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తే విద్యార్థులు అభ్యసన పట్ల అభివృద్ధిని కనబరచడంతోపాటు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తోడ్పాటును అందించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మణ్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రమేష్, పాల్గొన్నారు.

హాలియా: బోధనోపకరణాలతో విద్యాబోధన సులభంగా ఉంటుందని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళాలో పాల్గొని మాట్లాడారు. ఈ మేళా ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. మండల విద్యాధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలోని 29 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల తరఫున 82 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చల్మారెడ్డిగూడెం, యాచారం కాంప్లెక్స్ హెచ్‌ఎంలు ప్రకాష్, నాగిరెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు పెరుమాళ్ల వెంకటేశం, మంచికంటి హథు, కట్ట మధు, చిన వెంకట్‌రెడ్డి, రాజశేఖర్, సయ్యద్‌మియా, రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పెనుగొండ సుబ్బారావు పాల్గొన్నారు.

కరుస్తున్నాయ్.. కాపాడరూ!

(5వపేజీ తరువాయి)

సిబ్బందితో అప్పుడప్పుడు వీధి కుక్కలను పట్టుకొని వాటి సంతతి పెరగకుండా శస్త్రచికిత్స చేయిస్తున్నా, వాటిని తిరిగి అక్కడే విడిచిపెడుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో అవి మళ్లీ విజృంభిస్తున్నాయి.

రేబిస్ వస్తే ప్రాణాలు పోయినట్టే

వీధి కుక్కలతో పాటు, పిచ్చి కుక్కల కాటుకు రేబిస్ వస్తే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కుక్కల దాడిలో గాయాలపాలైన వారు సకాలంలో ఇంజక్షన్లు తీసుకుంటే ప్రమాదం నుంచి బయటపడే అవకాశం ఉంది. ఒకవేళ నిర్లక్ష్యం చేస్తే రేబిస్‌తో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీధి కుక్కల బెడదనుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

దాడులు చేస్తున్నాయి



అంగడిపేట గ్రామంలో ఎటుచూసినా కుక్కల బెడద ఉంది. ఏదైనా పని నిమిత్తం బయటికి వెళ్లాలంటే కుక్కలు వెంబడించి దాడులు చేస్తున్నాయి. చాలా మంది కుక్కల దాడిలో గాయపడుతున్నారు. అధికారులు కుక్కలను వేరే చోటుకు తరలించాలి.

బాషిపాక అనిల్, అంగడి పేట

చర్యలు తీసుకుంటాం



ఇటీవల కుక్కల గుంపులు పెరిగినట్లు స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చారు. గతంలో కుక్కలను పట్టి దూరప్రాంతాలకు తరలించాం. ఉన్నతాధికారులతో చర్చించి మళ్లీ తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. కుక్కలతో సిబ్బంది సైతం భయపడుతున్నారు.

చంద్రమౌళి, పీఏపల్లి ఎంపీడీవో

మహిళా కానిస్టేబుళ్లకు కరాటేలో శిక్షణ

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): నూతనంగా విధుల్లో చేరిన మహిళా కానిస్టేబుళ్లకు ఆత్మరక్షణ చర్యల్లో భాగంగా స్థానిక ఎన్నెస్పీ క్యాంపు గ్రౌండ్‌లో కరాటే శిక్షణ కార్యక్రమాన్ని డీఎస్పీ రాజశేఖర్ రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పరిధిలోని 14 పోలీస్‌స్టేషన్లల్లో నూతనంగా విధుల్లో చేరిన సుమారు 24మంది మహిళా కానిస్టేబుళ్లకు సెల్ఫ్‌డిఫెన్స్ కోర్సులో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐలు మోతీరామ్, సోమనర్సయ్య, పీఎస్డీ ప్రసాద్, కరాటే కోచ్ శ్రీధర్, ఎస్ఐ రాంబాబు పాల్గొన్నారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

హాలియా, ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని టీఆర్‌జేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం హాలియాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఆర్‌జేఎస్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వ చదువులు - ప్రైవేట్ చదువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవ, విద్య, ఉపాధి, రాజకీయాల్లో ముందుకు వేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జటావత్ చంద్రుడునాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్‌నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

హాలియా, చింతపల్లి, ఆగస్టు19 (ఆంధ్రజ్యోతి): ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ డేను మంగళవారం హాలియా, చింతపల్లిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

ఇకపై సన్న బియ్యం సంచుల్లో..

(5వపేజీ తరువాయి)

జారీ చేసిన రేషన్ కార్డుదారులకు సెప్టెంబరు మాసం నుంచి సన్న బియ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది ప్రభుత్వం. జూన్ నెలలో సరఫరా జరిగిన వివరాల ప్రకారం జిల్లాలో 991 రేషన్ దుకాణాలు ఉండగా, జిల్లావ్యాప్తంగా 4,66,552 కార్డులున్నాయి. నూతనంగా జారీ చేసిన రేషన్ కార్డులు 65,276 ఉండగా, ఆయా కార్డుల్లో సభ్యుల సంఖ్య 82,364గా ఉంది. నూతన లబ్ధిదారులకు సెప్టెంబరు మాసం నుంచి సన్నబియ్యం పంపిణీ చేసేందుకు అదనపు బియ్యాన్ని కేటాయించారు. గతంలో ప్రతీ నెల సుమారుగా 89.15లక్షల క్వింటాళ్ల బియ్యం సరఫరా జరగ్గా, పెరిగిన లబ్ధిదారులకు అందించే అదనపు బియ్యంతో కలిపి 94.04లక్షల క్వింటాళ్ల కేటాయింపు జరగనుందని పౌరసరఫరాలశాఖ అధికారులు తెలిపారు.

‘ఆశా’లకు కనీస వేతనం అందించాలి



ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు

వేములపల్లి, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం పేదలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతన చట్టం అమలు చేసి రూ.26వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఎదుట ఆశాలతో కలిసి నిరసన వ్యక్తం చేసి ఆశాల సమస్యలను పరిష్కరించాలని వైద్యాధికారి సుచరితకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి వ్యాధులు సోకుండా ముందస్తు చర్యలు చేపడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై నిత్యం అవగాహన కల్పిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఆశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. అనంతరం ఆశా వర్కర్ల మండల కమిటీని ఎన్నుకోగా మండల అధ్యక్షురాలిగా పుట్టల రాధిక, కార్యదర్శిగా చెవుల దేవకమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కోడిరెక్క వెంకన్న, వడ్డెగాని సైదులు, ఆశాలు రజిత, దేవకమ్మ, సుజాత, విఘ్నేశ్వరి, రేణుక, ఝాన్సీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల బిల్లులు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అంకం చంద్రమౌళి

దేవరకొండ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాడిశెట్టి నర్సింహ, ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు. మంగళవారం దేవరకొండ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. మూడేళ్లుగా రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పటివరకు రావాల్సిన గ్రాడ్యూటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్ రూ.26లక్షల నుంచి రూ.45 లక్షలవరకు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పంగునూరి లింగయ్య, గంగిడి దామోదర్‌రెడ్డి, ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంత కుమారి, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఐటీ సెల్ జిల్లా ఇన్‌చార్జిగా వేణు

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ ఐటీ సెల్ జిల్లా ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన కంచుకొమ్ముల వేణును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణు విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఐటీ సెల్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరు గ్యారెంటీల అమలులో విఫలం

హాలియా, ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని సీపీఎం అనుముల మండల కార్యదర్శి అవుతా సైదులు అన్నారు. మంగళవారం పార్టీ మండల కమిటీ సమావేశాన్ని హాలియాలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 18నెలలు గడుస్తున్నా కూడా ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఆరు గ్యారెంటీలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కోరే రమేష్, పొదిల వెంకన్న, రెబెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మించి ప్రమాదాలు అరికట్టాలి



ముల్కలకాల్వ కల్వర్టును చూపుతున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉట్లపల్లి, తక్కెళ్లపాడు, తడకమళ్లకు వెళ్లే దారిలో ముల్కలకాల్వపై ప్రభుత్వం వెంటనే కల్వర్టును నిర్మించి ప్రమాదాలను నివారించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని ఉట్లపల్లి, తక్కెళ్లపాడు, తడకమళ్ల గ్రామాలను పరిశీలించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. ముల్కలకాల్వ మేజర్‌పై ఉన్న కల్వర్టు కూలిపోయి ప్రమాదకరంగా మారిందని, అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన కల్వర్టు నిర్మించి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రవినాయక్, నాయకులు చౌగాని సీతారాములు, వెంకన్న, నాగ్ హుస్సేన్, గుండు నాగయ్య, శంకర్, రాము, బాలకృష్ణ పాల్గొన్నారు.

షీటీమ్ సేవలపై అవగాహన ఉండాలి

మిర్యాలగూడ అర్బన్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): షీటీమ్ సేవలపై నేటితరం విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని షీటీం ఏఎస్ఐ ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని అభ్యాస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం షీటీమ్ పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు షీ టీం పనిచేస్తుందన్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు నిర్భయంగా విద్యార్థినులు 100కు ఫోన్‌చేసి షీటీం సేవలు పొందవచ్చన్నారు. అదేవిధంగా వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, మెయిల్ వంటి సోషల్‌మీడియా ద్వారా నేరుగా ఫిర్యాదు చేయవచ్చని, అందుకు అనుసరించాల్సిన ఈ-మెయిల్ ఐడీ, ఫోన్‌నెంబర్లను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.రవీందర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.